తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం



తిరుపతి,ఫిబ్రవరి 8ప్రభాతవార్త:

తిరుపతిలోని కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు బుధవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం జరిగింది. శాస్త్రోక్తంగా ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం కల్పించి అనంతరం ఉదయం 11.30గంటల నుంచి మధ్యాహ్నాం 2.30గంటల వరకు ఆలయంలో శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఏఇఓ పార్థసారధి, సూపరింటెండెంట్ భూపతి పాల్గొన్నారు. ఆలయంలో ఈనెల 11వ తేదీ నుండి 20వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

# బుల్లి రాకెట్ ప్రయోగం రేపే

- నేడు షార్‌లో శాస్త్రవేత్తల కీలక సమావేశాలు
- తొలి విజయం కోసం శాస్త్రవేత్తల ఆరాటం

**మొదటి ప్రయోగ వేదిక నుంచి నింగికి ఎగరనున్న ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్**



ప్రయోగానికి సిద్ధంగా ఎస్ఎస్ఎల్వి రాకెట్

శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం ఈ ఏడాది తొలి రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇక్కడి మొదటి ప్రయోగ వేదిక నుంచి ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్‌ను శుక్రవారం ఉదయం ప్రయోగిస్తున్నారు. భారతీయ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలలో ఇది 6వ తరహా రాకెట్. గత ఏడాది ఆగస్టు 7న ఈ సిరీస్‌లోని తొలి ప్రయోగం ఎస్ఎస్ఎల్వి డి1 విఫలమైంది. మళ్లీ ఇటువంటి రాకెట్‌ను రూపొందించి ప్రయోగిస్తున్నారు. స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఈ రాకెట్ విజయవంతమైతే 6వ తరహా రాకెట్ కూడా అంతరిక్షంలోకి ఉపగ్రహాలను చేర్చిన భారత శాస్త్రవేత్తలు దక్కించుకుంటారు. 120 టన్నుల బరువుతో మూడు ఘన ఇంధన బూస్టర్లు కలిగిన సరికొత్త రాకెట్ ఇది. 10 కిలోల నుంచి 500 కిలోల తేలికైన బరువు కలిగిన ఉపగ్రహాల శ్రేణిని అలవోకగా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టడానికి ఈ ఎస్ఎస్ఎల్వి రాకెట్‌ను మన శాస్త్రవేత్తలు రూపొందించారు. మినీ శాటిలైట్లు, మైక్రో శాట్‌లు, నానో ఉపగ్రహాలను తక్కువ ఎత్తులో చేర్చడానికి శాస్త్రవేత్తలకు ఈ రాకెట్ ఎంతో ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. తక్కువ ఖర్చుతో కూడిన ఎస్ఎస్ఎల్వి చిన్నతరహా రాకెట్ల ప్రయోగంలో భారత శాస్త్రవేత్తలకు ఎక్కువ ఆదాయాలు తీసుకొస్తుందని చెప్తున్నారు. పైగా తక్కువ ఎత్తులోకి ఉపగ్రహాలను ప్రవేశపెడుతున్న కారణంగా భూమి చుట్టూ ఎక్కువసార్లు ప్రదక్షణలు చేసి ఎక్కువ ప్రాంతాలను గుర్తించే సామర్థ్యం ఈ ఉపగ్రహాలు కలిగి ఉంటాయి. ఈ కారణంగా ఎస్ఎస్ఎల్వి తరహా రాకెట్లు చిన్నవే అయినప్పటికీ ఇస్రో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అయితే తొలి అపజయం వారిని నిరాశపరిచింది. రాకెట్‌లోని షార్‌లో తయారైన మూడు ఘన ఇంధన మోటార్లు సక్రమంగా పనిచేసినప్పటికీ శీర్షభాగంలో ఉన్న విటిఎంలో తలెత్తిన సెన్సార్ సమస్య వల్ల అప్పటి ప్రయోగం విఫలమైనట్లు ఇస్రో ఒక అంచనాకు వచ్చింది. ప్రస్తుతం ఘన ఇంధన మోటార్లు మాత్రమే కాకుండా వెలాసిటి ట్రిమ్మింగ్ మాడ్యూల్ (విటిఎం)ను కూడా సక్రమమైన రీతిలో పనిచేసే విధంగా శాస్త్రవేత్తలు నిశితంగా గమనిస్తున్నారు. 50 లీటర్ల ద్రవ ఇంధనం కలిగిన ఈ విటిఎం ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టే సమయంలో కీలకపాత్ర పోషిస్తుంది.

**సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు**

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి మూడురోజుల ముందు నుంచే షార్‌లో ఎస్ఎస్ఎల్వి ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ సారి గురితప్పకుండా ఈ రాకెట్‌ను ప్రయోగించాలని చూస్తున్నారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి గురువారం మధ్యాహ్నాం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. ఘన ఇంధన దశలు ఎక్కువగా ఉన్న కారణంగా ఇప్పటికే ఆ దశలను ఇంధనంతో నింపిన కారణంగా కౌంట్‌డౌన్ సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ప్రయోగానికి ముందు మాత్రమే కౌంట్‌డౌన్ మొదలుపెట్టి అనంతరం రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తున్నారు. ఈ సారి వీక్షకులను కూడా అనుమతించడంతో ప్రయోగాన్ని దగ్గరుండి చూసేందుకు పలువురు ఉత్సాహ పడుతూ తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

# లోకేష్ సభలో స్వల్ప ఉద్రిక్తత

## అనుమతి లేదని అడ్డుకొన్న పోలీసులు



పోలీసులతో వాగ్వివాదం చేస్తున్న నారా లోకేష్, మాజీ మంత్రి అమరనాధరెడ్డిలు.

చిత్తూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 13వ రోజు యువగళం పాదయాత్రలో బుధవారం చిత్తూరు రూరల్ మండలం బిఎన్ఆర్ పేటలో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. పాదయాత్ర చేసుకొని బిఎన్ఆర్ పేట చేరుకొన్న నారా లోకేష్ అక్కడే ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడటానికి సిద్దమయ్యారు. ఈ క్రమంలో పోలీసులు ఇక్కడ సభ నిర్వహించడానికి అనుమతి లేదని అడ్డుకొన్నారు. దీనిపై నారా లోకేష్ పోలీసులతో మాట్లాడుతూ దీనికి ప్రత్యామ్నాయ స్థలం చూపాలని ముందే కోరామని పేర్కొనడంతో పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సభ నిర్వహించుకోవాలన్నారు. అయితే ఎన్టీఆర్ విగ్రహం వద్దనే సభ నిర్వహించడానికి సిద్దమైన నారా లోకేష్ మైకును పోలీసులు లాక్కోవడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులు, తెలుగుదేశం నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకొంది. అయితే అక్కడ సభ నిర్వహించడానికి పోలీసులు ససేమిరా అంగీకరించకపోవడంతో నారా లోకేష్ ఎన్టీఆర్ విగ్రహం ఆవరణలోనే ఓ కుర్చీ ఎక్కి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఇకపై తాను సిఎం వైఎస్ జగన్‌కు భయం అంటే ఏమిటో చూపిస్తానని నారా లోకేష్ మరోసారి భీష్మించారు. సభ నిర్వహించుకోవడానికి ఎక్కడా అనుమతి ఇవ్వకుంటే తాను తాడేపల్లి క్యాంపు కార్యాలయంకు వెళ్ళి పెట్టుకోవాలా! అని నారా లోకేష్ పోలీసులను ప్రశ్నించారు. అక్కడ కొంత సేపు ప్రజలకు మాట్లాడిన నారా లోకేష్ ఆపై పాదయాత్ర చేసుకొంటూ వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అమరనాధరెడ్డి, జిల్లా దేశం అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలత, జిల్లా దేశం ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, జిల్లా దేశం కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్ర ఓ నటన

## పవన్ అమాయకుడు ఎమ్మెల్యే బియ్యపు మధుసూధనరెడ్డి

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

నారాలోకేష్ పాదయాత్ర ఓ బోగస్ అని నటన అని, తర్ఫీదు ఇచ్చి పంపి ఆయన తండ్రి తల పట్టుకుంటున్నారని, పవన్ కళ్యాణ్ అమాయకుడని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అభివర్ణించారు. బుధవారం వైకాపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్రంలో చోటు చేసుకున్న రాజకీయాల గురించి ప్రస్తావించారు. మరో పాతికేళ్ళు జగనన్న ముఖ్యమంత్రిగానే రాష్ట్రాన్ని పరిపాలిస్తారని జోస్యం చెప్పారు.జగనన్న పాలనలో జనం ప్రశాంతంగా జీవనం గడుపుతున్నారని వివరించారు.మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు వయస్సు మీరింది. అంతేకాక ఆయన్ను ఎవ్వరూ నమ్మరని వివరించారు.గతంలో వివిధ రాజకీయ పార్టీలతో జత కట్టి వారిని మోసం చేసారని అందుకే కేంద్రంలో ప్రధాని చంద్రబాబునాయుడును పక్కన చేర్చరని వివరించారు.వివేకానంద హత్య గురించి మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు ఆ హత్య ఎవరి పరిపాలనలో జరిగిందో ఒక సారి గుర్తుతెచ్చుకోవాలన్నారు.అయిన వారిని కుటుంబసభ్యులను నయవంచన చేసే చంద్రబాబునాయుడును ఏ రాజకీయ పక్షం నమ్మదన్నారు.పవన్‌కళ్యాణం అమాయకుడని తెలుగుదేశం నాయకుని నమ్ముతున్నారని ఆయన బిజెపితో ఉంటేనే ఆయనకు సేఫ్ అని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి అన్నారు.

**ఎంఎల్ఏగా గెలిచి లోకేష్ మాట్లాడాలి:**

శాసనసభ్యుడుగా గెలవలేని నారాలోకేష్ పాదయాత్రను నిర్వహించటం హాస్యాస్పదమన్నారు. ఆయన మాట్లాడే భాష సినీ భాష అని ప్రతి రోజూ ఏ ప్రాంతంలో ఏం మాట్లాడాలో డైరెక్షన్ వస్తుందని అంతకు మించి మాట్లాడకూడదన్నారు. న్యాయవాదులు డాక్టర్లు అంటున్నారు.సినిమా నటుని అల్లునికి కళాకారులను తయారు చేయటం కష్టమా? అని ఎంఎల్ఏ వ్యంగంగా వ్యాఖ్యానించారు. అవగాహన లేని లోకేష్ హైదరాబాదు హైటెక్ సిటిని రూపొందించారని చెబుతున్నారు. ఓరి అమాయకుడా? మీ నాన్న ఏమైనా నవాబా? నాడు హైదరాబాదును రూపొందించారని దానిని తమ గొప్పతనమే అన్నట్లు గొప్పలు చెప్పుకోవటానికి సిగ్గు లేదా? అని అన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తే జగనన్న చక్కదిద్దుతున్నారు. అలాంటి నాయకునిపై ప్రేలాపనలు దారుణమన్నారు. లోకేష్ నాన్నను గతంలో చిరంజీవి నమ్మలేదు. రంగా నమ్మలేదు. నమ్మి అన్ని పార్టీలు మోసపోయాయి అని మధుసూధనరెడ్డి అన్నారు. లోకేష్ ఎంఎల్ఏలకు తక్కువ మాకే సరిపోడు అలాంటిది వేదికల మీద 'స్క్రిప్టును' చదువుతూ జగన్మోహన్‌రెడ్డిపై సవాలు విసురుతూ పిలుస్తావా? అయన కాలిగోటికి కూడా సరిపోని పప్పు పాదయాత్ర హాస్యస్పదంగా ఉంది.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ

**నాలుగుజిల్లాలకే సరిపోతుంది:**

లోకేష్ పాదయాత్ర మూడు రుతువుల్లో సాగాలని అయితే ఆయన పాదయాత్ర నాలుగు జిల్లాలకే పరిమితమౌతుందని ఎంఎల్ఏ అన్నారు.ఏదో సాకు చెప్పి వ్యవస్థ మీద విమర్శలు చేసి విరమించుకుంటారని ధ్వజమెత్తారు.జగనన్న పథకాలు పారదర్శకతతో అమలు చేస్తున్నారు. మా పథకాల గురించి విమర్శించే అర్హత పప్పు లేదన్నారు. జగనన్న పథకాలు మాకు ధైర్యం అని నా నాయకుని మీద నమ్మకమని వివరించారు.ఏ ప్రభుత్వంలో అయినా శ్రీకాళహస్తి అభివృద్ధి జరిగిందా? నాలుగు సార్లు మంత్రిగా ఉన్న తెలుగుదేశం హయాంలో ఏం చేసారో చెప్పమనండి.తాను నాలుగు రింగ్ రోడ్లు తెచ్చాను.నాడు నేడు పథకాలకు రూ.30కోట్లు కేటాయించాము. తన మూడేళ్ళ పాలనలోరూ.1362కోట్లు అభివృద్ధి చేసామని తమ హయాంలో ఏం చేసామో? చెబుతాము. వారి హయాంలో ఏం చేసారో చెబుతారా? బహిరంగ వేదిక మీదకు వస్తారా? అని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి సవాలు విసిరారు.

# హెల్త్‌సెంటర్‌ల పనితీరుపై విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు



తిరుపతి, ఫిబ్రవరి 8ప్రభాతవార్త:

ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు,కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌ల పనితీరుపై బుధవారం ఉదయం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ తిరుపతి విభాగం ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ రాష్ట్ర డిజి శంఖభత్ర బాగ్చి ఆదేశాలతో తిరుపతి,చిత్తూరుజిల్లాల్లో తిరుపతి విభాగం అదనపు ఎస్పీ కె.ఈశ్వర్‌రెడ్డి నేతృత్వంలో డిఎస్పీ మల్లీశ్వరరెడ్డి, సిఐలు వెంకటరవి, మల్లికార్జున, సిబ్బంది ఉదయం నుంచి నాలుగు బృందాలు తిరుపతిలోని పట్టణ కమ్యూనిటీ హెల్త్‌సెంటర్, కెవిబిపురం పిహెచ్‌సి, సూళ్లూరుపేట కమ్యూనిటీ హెల్త్‌సెంటర్, తుంబకుప్పం పిహెచ్‌సి, బంగారుపాళ్యంమండలంలోని ఆరోగ్యకేంద్రాలను తనిఖీచేశారు.ఈ తనిఖీల్లో ఆరోగ్యశాఖ నిబంధనల మేరకు రోగులకు వైద్యం అందుతున్న విధానం, వైద్యులు, వైద్యసిబ్బంది పనితీరు, హాజరుపై, ఆర్‌బికె కేంద్రాలపై, సంక్షేమవసతి గృహాలపై ఆరోగ్యకేంద్రాలపై తనిఖీలు జరుగుతుంటాయని, నివేదికలు ప్రభుత్వానికి పంపుతామని అదనపు ఎస్పీ ఈశ్వర్‌రెడ్డి తెలిపారు.

## గంగమ్మ నామస్మరణతో మార్మోగిన బోయకొండ

-అట్టహాసంగా కుంకుమార్చన



బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

స్వస్తిశ్రీ శుభకృత నామ సంవత్సరే ఉత్తరాయణం... మాఘమాసే...కృష్ణపక్షం.. బుధవారం శకిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన వేడుకగా ప్రారంభించారు. గంగమ్మకు కుంకుమార్చన ప్రీతిపాత్రమైంది కాబట్టి ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకొన్నారు. వారిని అధికారులు సాదరంగా ఆహ్వానించి అర్చనలో భాగస్వాములుగా చేసారు. ఆలయం ప్రాంగణంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం ముందు 125మంది దంపతులచే కుంకుమార్చనా గావించారు. అనంతరం గణపతి, చండీ హోమాలతో ఆలయం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఓ చంద్రమౌళి, పాలకమండలి సభ్యులు, వేద పండితులు, ఆలయ అర్చక, అధికార, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను అడ్డుకున్న ఎస్సీకాలనీవాసులు



## అనుభవజ్ఞులైన వైద్య బృందం అందుబాటులోకి "ఆధునిక లేబర్ రూమ్"



## శ్రీకాళహస్తీశ్వరుని హుండీ ఆదాయం రూ.1.83కోట్లు

4లో



## వరిగడ్డి దగ్ధం



ఆర్పడానికి యత్నిస్తున్న సిబ్బంది

పుంగనూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

పట్టణానికి సమీపంలోని సుబ్బమ్మ చెరువు వద్ద బి.ఆంజప్ప అనే వ్యక్తికి చెందిన గడ్డివామి పూర్తిగా మంటల్లో ఆహుతైంది. ఇటీవల తెదేపాకు మద్దతుగా నిలచిన నవీన్‌కుమార్ అనే న్యాయవాది కుటుంబానికి చెందిన ఈ గడ్డివామి దగ్ధమైంది. అగ్నిమాపక దళ అధికారులకు సమాచారమివ్వడంతో సిబ్బంది మంటలను అదుపుచేశారు. కాగా ఈప్రమాదం పూర్తిగా అజాగ్రత్త వల్లనే జరిగిందని అగ్నిమాపక కేంద్రాధికారి సుబ్బరాజు స్పష్టం చేశారు. ఈప్రమాదంలో రూ.20 వేల విలువైన గడ్డి దగ్ధమైందని ఆయన తెలిపారు. సకాలంలో మంటలను ఆర్పివేయడానికి ప్రయత్నించినా పూర్తిగా నష్టంవాటిల్లినట్లు తెలిసింది. ఈ సంఘటనలో రాజకీయ కుట్ర ఉందని దేశం నాయకుడు చల్లాబాబు ఆరోపించారు.న్యాయవాదిని రాజకీయంగా ఎదుర్కొనలేక కుట్రతో గడ్డివామిని కాల్చితీవ్రనష్టానికి గురిచేశారని పారిశ్రామికవేత్త రామచంద్రయాదవ్ దుయ్యబట్టారు.

# ఆహార భద్రత చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## రాష్ట్ర ఆహార భద్రత కమిటి చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మెన్ విజయప్రతాప్‌రెడ్డి

సదుం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఆహార భద్రత చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఆహార భద్రత కమిటి చైర్మెన్ విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈపర్యటనలో ఆయన జాంద్రపేటలోని అంగన్‌వాడీ కేంద్రం, సదుంలోని అంగన్వాడీ కేంద్రాలను తనికీ చేశారు. ఆయా కేంద్రాలలో పిల్లలు, గర్భవతులు, బాలింతలు ఎంత మంది ఉన్నారు. వారికి అందుతున్న మెనూను పరిశీలించారు. అదేవిధంగా గర్భవతులకు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణకిట్టు, ప్రధానమంత్రి మాతృత్వ యోజన పథకం వర్తిస్తున్నారా అని వాకబు చేశారు. పిల్లలను రైమ్స్ చెప్పమని అడగటంతో వారు చక్కగా రైమ్స్ పాడారు. దీనితో అంగన్వఆడీ కేంద్రంలో ఫ్యాన్ ఏర్పాటుకు రూ.2000లు నగదును అందజేశారు. అనంతరం సదుంలోని 18వ నెంబరు చౌకదుకాణాన్ని తనిఖీ చేశారు. బియ్యం,చక్కెర,కందిపప్పు వంటివి సక్రమంగా అందుతున్నాయా అని లబ్దిదారులను అడిగారు. అనంతరం రికార్డులు తనికీ చేశారు. అక్కడ నుంచి ఆయన జ్యోతిబాపూలే బీసీగురుకుల పాఠశాలను సందర్శించి అక్కడ వసతి గృహంలో తనిఖీలు చేపట్టారు. స్టాక్‌రూంలోని రిజిష్టర్లు పరిశీలించి పిల్లలకు అందించే రాగి జావా తయారీని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లడుతూ భోజనంలోగుడ్లు , రాగి జావా ఇస్తున్నారా అని ప్రశ్నించారు. అనంతరం ఆయన సదుం తహశీల్దారుకార్యాలయంలో మాట్లాడుతూ తాను చైర్మెన్‌గా బాద్యతలు చేపట్టాక జిల్లాకు రావడం రెండోసారి అన్నారు. కమిటీ ముఖ్య ఉద్దేశం ఆహార భద్రత చట్టం గురించి ప్రజలకు తెలియజేయడం అన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ సక్రమంగా అందుతోందా లేదా అని పరిశీలించడం, ఎవరైనా ఫిర్యాదు చేస్తే వాటిని తనిఖీ చేయడం, ప్రభుత్వం ఇచ్చే నిత్యావసర వస్తువులు సక్రమంగా అందుతున్నాయా లేదంటే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట సివిల్ సప్లయస్ డీఎం మోహన్‌బాబు, డీఎస్ఓ శంకర్, సాంఘిక సంక్షేమ శాఖడీడీ రాజ్యలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ సాధికారిత అధికారి రబ్బాని బాషా, స్త్రీ శిశు సంక్షేమ అధికారి నాగశైలజ, ఫుడ్ ఇన్స్పక్టర్లు సతీష్, రాముడు, ప్రినిస్పాల్ శ్రీనివాసరెడ్డి, సీహెచ్ఓలు నీలకంఠ, హెచ్ఈఓ ఉదయభాస్కర్,తదితరులుపాల్గొన్నారు.

### ఉష్ణోగ్రతలు
8/2/2023



- తిరుపతి 31 డిగ్రీలు
- చిత్తూరు 32 డిగ్రీలు
- మదనపల్లి 25 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 31 డిగ్రీలు
- వెంకటగిరి 32 డిగ్రీలు
- గూడూరు 32 డిగ్రీలు

### బంగారం ధరలు
8/2/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5,383

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,872

### కోడిగ్రుడ్ల ధరలు
8/2/2023



కోడిగ్రుడ్డు :రూ.5.00

1 డజను: రూ.60.00



## ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో

# టిడిపి స్ట్రేటజీ కమిటీ సమావేశం

**మంగళగిరి, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ఉండవల్లిలోని ఆయన నివాసంలో వ్యూహా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైఎస్సార్సీని బంగాళాఖాతంలో కలిపేసి, టిడిపి 160స్థానాలు గెలుస్తుందన్నారు. కార్యకర్తలు, నేతల్ని ఎన్నికలకు సిద్ధం చేసేందుకు 35నియోజకవర్గాలను ఒకజోన్‌గా, రాష్ట్రాన్ని 5 జోన్లుగా విభజించి సమావేశాలు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 21న కడపలో, 22న నెల్లూరులో, 23న అమరావతిలో, 24న ఏలూరులో, 25న విశాఖపట్నంలో జరిగే సమావేశాల్లో పార్టీ అధినేత చంద్రబాబుకూడా పాల్గొంటారని వివరించారు. రాజ్యాంగం ప్రకారం పాదయాత్రకు ఎలాంటి అనుమతి అవసరం లేదని గతంలో జగన్‌రెడ్డి చెప్పాడని, ఆయన చెప్పినట్లే లోకేష్ యువగళం యాత్రకు కూడా ఎలాంటి అనుమతి అవసరం లేదని చెప్పారు. జగన్ ఇచ్చే డబ్బుకు ఆశపడి తప్ప, వచ్చే ఎన్నికల్లో గెలుస్తామన్న నమ్మకంతో వైఎస్సార్సీ నుండి పోటీచేసేవారే ఉండరన్నారు.

లోకేష్ యువగళం పాదయాత్రకు అనూహ్యమైన ప్రజాస్పందన లభిస్తోందని చెప్పారు. ఈనెల 15, 16, 17తేదీల్లో టిడిపి అధినేత చంద్రబాబు, తూ.గో జిలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించబోతున్నారన్నారు. ప్రతికార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేయడం కోసం, రాష్ట్రాన్ని 5జోన్లుగా విభజించి, 5సమావేశాలు పెట్టాలని టిడిపి వ్యూహకమిటీ సమావేశం నిర్ణయించిందన్నారు. 35 నియోజకవర్గాలను ఒకజోన్‌గా ఏర్పాటుచేయబోతున్నామని తెలిపారు. ఆ సమావేశాల్లో నియోజకవర్గ ముఖ్యనేతలు, ఇన్‌చార్జీలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, డివిజన్ ఇన్‌చార్జీలు పాల్గొంటారని వివరించారు.

# 62 యేళ్లకు పెంపు

≫ లను మంత్రి వర్గం ఆమోదించింది. వైజాగ్ టెక్ పార్కుకు 60 ఎకరాలు కేటాయించడంతో పాటుగా 100 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటుకు ఉద్దేశించిన ప్రతిపాదనను క్యాబినేట్ ఆమోదించింది. బందరు పోర్టుకు పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రూ.3940కోట్లు రుణం తీసుకునేందుకు మంత్రివర్గం అంగీకరించింది. 9.75శాతం వడ్డీతో రూ.3940 కోట్ల రుణం తీసుకోనున్నది. నెల్లూరు బ్యారేజీకి నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి పేరు పెట్టాలని నిర్ణయిఇంచింది. గ్రానైట్ కంపెనీలకు విద్యుత్తు రాయితీలు కల్పించేందుకు మంత్రి వర్గం ఆమోదించింది. యూనిట్‌కు రూ.రెండు చొప్పున వసూలు చేయాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా సిఎం జగన్ విద్యుత్తు ప్రాజెక్టుల విధానంలో ప్రభుత్వం పలు ప్రాధాన్యతతో కూడిన మార్పులు తీసుకుని వచ్చినట్లు సిఎం జగన్ తెలిపారు. దీని వలన ఆయా కంపెనీలు తీసుకునే భూములకు ఎకరాకు రూ.31వేల లీజు కింద రైతుకు లాభం చేకూరుతుందని తెలిపారు. మెగావాట్‌కు రూ.లక్ష చొప్పున ప్రభుత్వా నికి వస్తుందన్నారు. అంతేకాకుండా జీఎస్టీ రూపేణ రాష్ట్రానికి రెవెన్యూవస్తుందన్నారు. శ్రీకాళహస్తి, పుంగ నూరుల్లో ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్‌లు పైపులు, ఫ్రో అల్లాయిస్ తయారీ పరిశ్రమలు పెట్టాడానికి అనుమతినిచ్చారు. శ్రీకాళహస్తిలో రూ.915,43 కోట్లు, పుంగనూరులో 171.96కోట్లు పెట్టుబడుల వస్తున్నాయి. మొత్తంగా ఇక్కడ 1087 కోట్ల పెట్టుబడి వస్తోంది. ఉక్కు, ఇంధన రంగం, ఎలక్ట్రానిక్, మారెట్కింగ్ డిమాండ్‌కు అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో రాబోతున్నాయని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులును పెంచుకునే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. విశాఖ పట్టణం కాపులప్పాడలో మరో 100 మెగావాట్ల డేటా సెంటరు ఏర్పాటు చేస్తారు. ఇందుకు రూ.7,210కోట్లు పెట్టుబడి అవుతుంది. వింగ్‌టెక్ మొబైల్ కంపెనీ తిరుపతిలో పరిశ్రమ ఏర్పాటు చేస్తారు. బోగాపురంలో 90 ఎకరాల స్థలంలో ఐటీ పార్కు ఏర్పాటు చేయడానికి మండలి ఆమోదం తెలిపింది. ఉగాదికి అందించే సంక్షేమ కార్యక్రమాలను, సంబరాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వైఎస్సార్ ఆసరా, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ కల్యాణ మస్తు. లానేస్తం కార్యక్రమాలను అమలు చేయడానికి మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. నందిగామలో 100 పడకల ఆస్పత్రికి ఆమోదం లభించింది. ఈ ఆస్పత్రి నిర్మాణానికి రూ.34.48కోట్లును కేటాయించామని, 54 మంది ఏర్పాటుకు అనుమతినిచ్చామని సిఎం జగన్ వివరించారు. జగనన్న విద్యావసతి దీవెన, విద్యాదీవెన కార్యక్రమాలకు క్యాబినేట్ ఆమోదం తెలిపింది. విద్యా, వైద్యశాఖలను నిర్వహిస్తున్న బొత్స సత్యనారాయణ, విడుదల రజనీలను ఈ సమావేశంలో అభినందించారు. ఈ సందర్భంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తమ శాఖ బాగా పనిచేస్తుందన్నారు. ధాన్యం బాగా కొనుగోలు చేసామని తమని అభినందించాలన్నారు. ఆయనతో పాటుగా అన్ని వర్గశాఖలు బాగున్నాయని, మీరంతా నన్ను అభినందించారా! అని చమత్కరించారు. ఈ సమావేశ అనంతరం అత్యంత శ్రద్దాసక్తులతో గడప, గడపకు కార్యక్రమాన్ని నిర్వహించాలని మంత్రులను కోరారు. పార్టీపరంగా గృహాస్థాయినుంచి తీసుకున్న కార్యచరణను అమలులోమంత్రులు కీలకం కావాలన్నారు. విపక్షాల విష ప్రచారాన్ని గట్టిగా తిప్పి కొట్టాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు.

**చలన చిత్ర ప్రముఖులకు సంతాపం**

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఇటీవల మృతి చెందిన చలనచిత్ర ప్రముఖులకు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. చలనచిత్ర నటులు ఎం.బాలయ్య, యు.కృష్ణంరాజు, కృష్ణ, కైకాల సత్యనారాయణ, చలపతిరావు, కె.విశ్వనాథ్, సాగర్, జమున, వాణిజయరామ్‌లకు మంత్రివర్గ సభ్యులంతా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సిఎం జగన్ మాట్లాడుతూ తెలుగు చిత్ర పరిశ్రమ ధృవతారలు రాలిపోవడం శోచనీయమన్నారు. వీరందరి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు.



## పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి అమర్నాథ్ భేటీ

### గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానం

### సిఎం జగన్ తరుపున ఆహ్వానించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** విశాఖలో వచ్చేనెల మూడు, నాలుగు తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ నున్న గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్స్సకు హాజరయ్యేందుకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి పారిశ్రామిక ప్రముఖులు ఇప్పటికే సంసిద్ధత వ్యక్తం చేసారన్నారు. మరింత మంది పారిశ్రామిక దిగ్గజాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరుపున రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆహ్వానాలు అందచేస్తున్నారు. ఇందులో భాగంగా రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీని మంత్రి అమర్నాథ్ బుధవారం స్వయంగా కలుసుకుని గ్లోబాల్ ఇన్వెస్ట్మంట్ సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు.

అధేవిధంగా టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌ను మహీంద్ర గ్రూప్‌చైర్మన్ ఆనంద్ మహీంద్రాను మంత్రి అమర్నాథ్ కలుసుకుని ఆహ్వాన పత్రాలు అందచేసారు.

# 140 కోట్ల ప్రజలే నా కవచం

≫ కాలంలో ఇలా జరగనందునే వారికి కంటగింపుగా ఉందంటూ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయి విమర్శలుచేసారు. 2004 నుంచి 2014వరకూ ద్రవ్యోల్బణం గరిష్టస్థాయిలోపెరిగిందని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆదశాబ్దంలో జరిగినంత అవనీతి ఎప్పుడూ జరగలేదన్నారు. కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకూ దేశం మొత్తం ఉగ్రవాదంతో హడలిపోయిందని ఆయన అన్నారు. జముకాశ్మీర్‌నుంచి ఈశాన్యం వరకూ మొత్తంప్రాంతం అభివృద్ధిలేదని, హింసమాత్రమే కనిపించిందన్నారు. ఆ పదేళ్లపాలనలో భారత్‌ప్రపంచ చిత్రపటంలో ఎంతో నిస్తేజంగా కనిపించిందన్నారు. ఏ ఒక్కరూ భారత్‌ను పట్టించుకున్నవారు లేరని, అదే గడచిన తొమ్మిదేళ్లుగా నిర్మాణాత్మక విమర్శలకు బదులు పనిగట్టుకుని విమర్శలుచేసే స్థితి విపక్షాలకు వచ్చిందని, ఎవరైతే మోడీని దూషించారో వారంతా కూడా మోడీ మాత్రమే సమస్యలు పరిష్కరించగలరన్న ధీమా వారిలో కనిపించిందన్నారు. పార్లమెంటులో మరోసారి హార్వర్డ్‌పై చర్చ వచ్చిందని, హార్వర్డు విశ్వవిద్యాలయంలో భారత్‌లోని విధ్వంసం ఒక కేస్‌స్టడీగా చేపట్టిందని కాంగ్రెస్‌చేసిన విమర్శలపై మోడీ స్పందించారు. ఇందుకు బదులుగా మోడీ మాట్లాడుతూ హార్వర్డ్ విశ్వవిదాల్యం భారత్‌లో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల, పతనం అన్న అంశంపైనే కేస్‌స్టడీ నిర్వహించిందని గుర్తుచేసారు. భవిష్యత్తులో ప్రపంచంలోని మరిన్ని సంస్థలు కాంగ్రెస్ పార్టీపై అధ్యయనంచేసే అవకాశం లేకపోలేదని ఎద్దేవాచేసారు. అలాగే ఇపుడు ఇడి వల్లనే విపక్షాలన్నీ ఏకం అవుతున్నాయని, ఓటుహక్కు చేయలేని పనిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి అవకతవకలు అన్నీ బయటకు వస్తుండటంవల్లనే ఇపుడు విపక్షాలు ఏకం అవుతున్నాయని మండిపడ్డారు. ముందురోజు ప్రసంగంలో రాహుల్‌గాంధీ విమర్శలుకొనసాగిస్తూ ప్రధానికి బిలియనీర్ గౌతమ్ ఆదానితో లింకులు ఉన్నాయని ఆరోపించారు. అమెరికా కేంద్రంగా ఉన్న హిండెన్‌బర్గ్ పరిశోధన సంస్థ వెల్లడించిననవేదికతర్వాత ఈ గ్రూప్ మోసాలపై ఎందుకు దృష్టిసారించలేదని కూడా ప్రశ్నించారు. ఇదే అంశంపైనే హార్వర్డ్ వర్సిటీ రాజకీయాలు బిజినెస్ అన్న అంశంపైనే కేస్‌స్టడీచేసిందని, ఈ అంశంపై ప్రధానికి గోల్డ్‌మెడల్ ఇవ్వాల్సిందేనని ఎద్దేవాచేసారు.

# భూకంప మృతులు

≫ ఉంది. టర్కీలో 60,000మందికిపైగా సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. 20కిపైగా దేశాల నుంచి వెళ్లిన సహాయక బృందాలు కూడా బాధితులను శిథిలాల నుంచి బయటకు తీసేందుకు తోడ్పడుతున్నాయి. భూకంపం వల్ల కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చిక్కుకున్న బాధితులు సాయం కోసం ఎదురుచూస్తున్నారు.

శిథిలాల కింద ఊపిరాడక ప్రాణాలతో పోరాడుతున్న పలువురు చిన్నారుల్ని గుర్తిస్తున్న సహాయక బృందాలు వారిని జాగ్రత్తగా బయటకు తీసి ఆస్పత్రులకు తరలిస్తున్నాయి. బహుళ అంతస్తుల భవనాల శిథిలాల కింద కుటుంబాలకు కుటుంబాలే మరణించిన ఘటనలు హృదయాలను మెలిపెడుతున్నాయి. భూకంపం ప్రభావం తమ దేశంలోని కోటీ 30 లక్షల జనాభాపై ఉన్నదని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ తెలిపారు. ఆ దేశ మొత్తం జనాభా 8 కోట్ల 50 లక్షలన్నది గమనార్హం.

**బండరాయి కింద చేయి అడ్డుపెట్టి తమ్ముడిని కాపాడిన ఏడేళ్ల బాలిక**

సిరియాలో భూకంపం వల్ల ఓ భవనం కూలిన ఘటనలో ఓ అక్కా, తమ్ముడు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఏడేళ్ల బాలిక తాను బండరాయి కింద నలిగిపోతున్నా తమ్ముడికి దెబ్బలు తగలకుండా అతడి తలపై చెయ్యి అడ్డుపెట్టింది. ఓ భూకంప ప్రభావిత ప్రాంతంలో శిథిలాలను తొలగిస్తున్న సహాయక సిబ్బందికి ఈ దృశ్యం కనిపించింది. అక్కా, తమ్ముడు సజీవంగా బండరాయి కింద ఉండగా..సహాయక సిబ్బంది వారిని కాపాడారు. 17 గంటల తర్వాత వారిద్దరూ ఆ భయానక పరిస్థితి నుంచి బయటపడ్డారు. ఈ ఫోటోను ఐక్యరాజ్యసమితి ప్రతినిధి మహమ్మద్ సఫా తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'శిథిలాల కింద 17 గంటలపాటు తమ్ముడి తలకు చేయి అడ్డుగా పెట్టి కాపాడిన 7 యేళ్ల బాలిక సురక్షితంగా బయటపడింది. ఈ ఫోటోను ఎవరూ షేర్ చేయడంలేదు. ఓవేళ మరణించి ఉంటే వైరల్ అయ్యేది. దయచేసి సానుకూల సందేశాలను కూడా షేర్ చేయండి అని ఆయన ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 'అద్భుతం జరిగింది. ఆమె చాలా గొప్ప అక్క. ధైర్యవంతురాలు అంటూ పలువురు నెటిజన్లు కొనియాడుతున్నారు. పిల్లల మధ్య ఉండే ప్రేమ బంధానికి ఈ బాలిక చేసిన సాహసం నిదర్శనమని పోస్టులు పెడుతున్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 845372
2nd Prize Rs.7000/- 15639
3rd Prize Rs.3500/-
03244 06771 17719 40775 52667
65760 70059 75333 78492 94187
4th Prize Rs.200/-
1024 2215 2233 4135 4654 4920 5343
5834 6787 6845
5th Prize Rs.100/-
0765 0802 1967 4177 5183 5528 5582
5959 7501 8187
6th Prize Rs.50/-
0125 1466 2730 3801 5455 7704 9102
0230 1536 2755 4014 5456 7749 9133
0231 1881 2801 4047 5854 7974 9167
0233 1883 2849 4088 6270 8082 9446
0296 1893 2867 4257 6777 8170 9494
0463 1913 2994 4383 6818 8186 9535
0496 2060 3006 4392 6899 8352 9562
0542 2114 3030 4490 6924 8411 9600
0554 2209 3169 4768 7109 8762 9939
0635 2334 3302 4809 7193 8794 9999
0968 2341 3418 4904 7233 8803
1156 2406 3446 5070 7514 8836
1257 2527 3547 5091 7567 8838
1266 2590 3672 5357 7578 8866
1331 2630 3690 5427 7694 8922

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 936564
2nd Prize Rs.7000/- 27156
3rd Prize Rs.3500/-
09627 15916 20249 29604 32852
38871 71424 72880 89652 97453
4th Prize Rs.200/-
0117 1157 2121 2307 3515 5577 6117
8569 9378 9421
5th Prize Rs.100/-
0929 1240 1489 3518 4770 5866 6413
7118 8426 8633
6th Prize Rs.50/-
0054 1722 3063 4624 6104 7881 9143
0070 1983 3175 4673 6156 8070 9146
0095 1992 3369 4775 6180 8171 9358
0258 2060 3500 5036 6194 8233 9432
0303 2139 3623 5069 6308 8339 9524
0364 2177 3646 5178 6374 8348 9532
0498 2270 3962 5688 6500 8391 9577
0680 2295 3978 5732 6530 8474 9629
0718 2605 4113 5768 6927 8488 9745
0743 2661 4230 5794 7053 8502 9887
0808 2868 4293 5852 7353 8750
1000 2887 4376 5855 7384 8827
1446 2912 4393 5940 7462 8997
1501 2955 4412 5959 7515 9026
1513 2992 4577 6081 7880 9092

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 384321
2nd Prize Rs.7000/- 79767
3rd Prize Rs.3500/-
12823 30629 41384 41668 48040
53684 62853 73728 82008 82266
4th Prize Rs.200/-
0146 0719 1603 2084 4029 4232 5162
5181 5911 6422
5th Prize Rs.100/-
0666 0986 2161 2803 5056 5358 6217
7049 7573 9972
6th Prize Rs.50/-
0037 1255 2522 3831 5548 7101 8491
0096 1302 2593 3983 5638 7337 8709
0107 1428 2603 4101 5749 7374 8848
0147 1463 2662 4393 5761 7414 8875
0148 1520 2697 4458 5855 7599 9033
0284 1815 2982 4520 6234 7791 9296
0333 1876 3007 4662 6302 7849 9353
0334 1937 3053 4729 6314 7868 9495
0350 1947 3222 5037 6383 8238 9508
0469 1974 3287 5157 6390 8263 9551
0577 2051 3393 5160 6556 8302
0923 2149 3524 5192 6565 8312
1023 2187 3748 5236 6620 8348
1101 2511 3805 5380 6755 8377
1206 2520 3808 5531 7080 8461

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 427958
2nd Prize Rs.7000/- 35687
3rd Prize Rs.3500/-
09334 10768 12620 31327 32970
35541 37820 57687 67172 75782
4th Prize Rs.200/-
0073 3970 5851 6975 7033 7530 8204
8273 9558 9814
5th Prize Rs.100/-
0285 1594 3971 4992 5537 5698 7316
8265 8555 9586
6th Prize Rs.50/-
0017 1432 2842 4276 5803 7137 8932
0045 1464 2846 4279 5894 7407 9016
0080 1584 3272 4377 6140 7598 9322
0095 1591 3287 4420 6272 7614 9404
0291 1919 3309 4586 6627 7787 9463
0430 2043 3468 4650 6628 7942 9473
0448 2188 3505 4723 6727 7943 9599
0565 2347 3614 4844 6746 8094 9647
0935 2365 3796 5014 6758 8338 9766
1048 2452 3859 5054 6782 8727 9993
1178 2543 3884 5112 6814 8818
1184 2564 4022 5219 6821 8831
1252 2565 4065 5345 6891 8877
1253 2654 4073 5563 6929 8892
1256 2774 4174 5652 7062 8895

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 774293
2nd Prize Rs.7000/- 21649
3rd Prize Rs.3500/-
15992 16076 19315 29118 33324
67996 83941 85960 92699 96429
4th Prize Rs.200/-
0382 1481 1692 1934 2024 2034 5668
5964 7180 8225
5th Prize Rs.100/-
0904 2337 2912 3178 5400 7453 7772
8386 8418 9871
6th Prize Rs.50/-
0002 1732 3584 5412 7079 8232 9501
0179 1900 3612 5699 7093 8310 9510
0406 2260 3661 5935 7345 8312 9528
0433 2343 3946 6015 7363 8313 9622
0499 2378 3988 6033 7385 8338 9624
0525 2557 4403 6046 7516 8344 9680
0528 2604 4419 6089 7538 8365 9718
0640 2685 4425 6130 7592 8419 9747
0789 2691 4464 6280 7714 8604 9957
1200 2785 4468 6322 7737 8973 9988
1335 2826 4539 6540 7769 9019
1377 2984 4707 6688 7815 9119
1479 2995 4806 6771 7871 9195
1496 3325 4810 6862 8016 9202
1596 3455 4862 7014 8024 9375

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 371685
2nd Prize Rs.7000/- 57880
3rd Prize Rs.3500/-
10396 47432 49084 57635 66946
68950 71767 81041 84210 86676
4th Prize Rs.200/-
0910 1389 1410 1545 3659 4468 5352
6727 9039 9754
5th Prize Rs.100/-
1131 2865 3887 4093 6820 7010 7647
8444 8882 9070
6th Prize Rs.50/-
0239 1563 3867 5155 6614 8106 8848
0294 1756 3984 5241 6700 8281 8921
0320 1778 3990 5336 6720 8355 8926
0383 1783 4034 5376 6830 8399 8967
0490 1934 4098 5568 6914 8433 9147
0659 2251 4281 5727 6991 8446 9310
0945 2294 4307 5887 7077 8490 9353
1125 2314 4426 5947 7147 8713 9437
1169 2348 4493 6104 7311 8734 9818
1184 2518 4506 6130 7506 8750 9865
1335 2844 4777 6307 7553 8778
1398 3191 4887 6309 7731 8785
1400 3386 5053 6406 7835 8805
1402 3579 5107 6496 7848 8809
1494 3633 5149 6499 7861 8841

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 563715
2nd Prize Rs.7000/- 42837
3rd Prize Rs.3500/-
19876 22360 24192 31542 37875
42031 64166 92523 94095 96588
4th Prize Rs.200/-
0689 1054 2512 2813 4730 5027 8072
8084 8473 9113
5th Prize Rs.100/-
0343 0545 0572 1791 2714 2910 3438
4268 6908 8963
6th Prize Rs.50/-
0282 1202 2428 4229 5830 6916 8500
0295 1253 2655 4266 5972 7134 8860
0344 1335 2673 4407 6088 7209 8938
0480 1377 2881 4422 6223 7220 9249
0602 1654 2901 4613 6266 7274 9461
0609 1667 3008 5106 6479 7291 9475
0611 1864 3123 5123 6494 7330 9525
0643 1885 3294 5197 6512 7501 9727
0657 1945 3570 5337 6553 7510 9840
0754 1981 3574 5425 6597 7638 9952
0830 2038 3880 5529 6606 7662
0835 2070 3910 5569 6661 7931
0856 2118 4080 5640 6754 7970
1039 2317 4190 5667 6856 8253
1080 2339 4211 5799 6860 8492

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 295998
2nd Prize Rs.7000/- 43988
3rd Prize Rs.3500/-
02980 03057 04921 14138 16613
24630 27791 36857 74023 82680
4th Prize Rs.200/-
0064 0258 0970 1384 1784 2090 6116
6559 9329 9751
5th Prize Rs.100/-
1108 2403 2950 5482 5533 6551 6786
7591 7676 7870
6th Prize Rs.50/-
0125 1190 3167 4889 6178 7417 9394
0159 1316 3226 4942 6204 7468 9450
0192 1373 3408 5143 6209 7515 9546
0214 1391 3416 5188 6331 7815 9590
0234 1759 3458 5189 6382 7864 9597
0245 1847 3731 5248 6608 8094 9675
0337 1890 3732 5365 6645 8408 9724
0358 2078 3841 5486 6692 8475 9727
0440 2202 4055 5634 6739 8498 9890
0626 2342 4299 5635 7115 8529 9894
0749 2602 4412 5710 7192 8537
0848 2642 4479 5793 7222 8555
0957 3079 4531 5796 7260 8957
1116 3106 4690 5856 7278 8999
1142 3165 4824 5979 7350 9035

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:08/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 824457
2nd Prize Rs.7000/- 57509
3rd Prize Rs.3500/-
03601 05130 26455 35361 44262
71998 82148 89293 89685 96255
4th Prize Rs.200/-
1064 1530 2436 2875 3833 4314 4895
7517 8228 8689
5th Prize Rs.100/-
2418 4027 4188 4195 5946 6212 7470
8852 8893 9682
6th Prize Rs.50/-
0006 1172 2601 4375 6027 7711 9156
0104 1207 2831 4378 6065 7769 9355
0140 1218 2892 4574 6154 7784 9481
0279 1306 3366 4590 6323 7799 9618
0283 1456 3484 4606 6668 7804 9624
0340 1535 3566 4663 6807 7854 9748
0399 1570 3627 4856 6915 7894 9842
0499 1700 3889 5025 7033 8111 9858
0531 1948 4053 5052 7081 8145 9875
0589 2124 4063 5277 7095 8260 9936
0799 2216 4078 5640 7122 8356
0907 2411 4086 5651 7227 8424
0920 2416 4100 5677 7240 8520
1018 2465 4233 5783 7319 8901
1110 2576 4364 5907 7468 8922

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 135281
2nd Prize Rs.7000/- 68621
3rd Prize Rs.3500/-
05753 12300 13849 21149 60442
60635 78435 85800 87373 93256
4th Prize Rs.200/-
1119 1915 2403 3522 4037 4949 5547
6994 9115 9137
5th Prize Rs.100/-
2486 2673 2723 2775 2980 4500 5577
7298 7441 7784
6th Prize Rs.50/-
0000 1180 2785 4473 6021 7516 9340
0270 1298 2866 4601 6087 7556 9405
0420 1449 2943 4686 6249 7687 9409
0435 1889 3021 4876 6364 7709 9433
0494 1989 3079 4927 6429 7817 9494
0817 2057 3269 5232 6440 7956 9670
0873 2200 3422 5273 6512 8087 9743
0888 2214 3675 5509 6604 8326 9955
0940 2239 3898 5623 6729 8481 9978
0964 2444 3975 5682 6833 8814 9983
1036 2455 4172 5744 6954 8959
1043 2521 4193 5774 7235 9177
1075 2583 4244 5907 7292 9201
1127 2681 4282 5913 7430 9251
1135 2687 4417 6009 7447 9325

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:08/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 173325
2nd Prize Rs.7000/- 95275
3rd Prize Rs.3500/-
16449 27862 38384 49611 51155
62502 73211 73749 84518 95640
4th Prize Rs.200/-
0298 0487 1602 2372 3472 6218 7579
8084 9049 9253
5th Prize Rs.100/-
0531 4067 4908 5587 6537 6898 7246
8083 8744 9053
6th Prize Rs.50/-
0053 1196 2819 4475 5592 7193 8931
0067 1225 2864 4537 5609 7244 9087
0080 1247 2926 4580 5681 7266 9285
0173 1256 3137 4675 5746 7339 9484
0279 1391 3240 4740 6369 7534 9535
0411 1456 3249 4783 6430 7752 9570
0496 1542 3307 4795 6469 7872 9575
0577 1559 3390 4796 6503 7943 9635
0753 1570 3482 4821 6516 7987 9673
0878 1599 3594 4876 6527 8171 9990
0951 2205 3595 4961 6698 8450
0966 2486 3774 5122 6766 8459
1054 2648 3997 5142 6798 8728
1099 2707 4131 5327 7043 8729
1160 2752 4208 5583 7179 8834

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 761137
2nd Prize Rs.7000/- 48797
3rd Prize Rs.3500/-
15699 26431 26811 37766 48169
59502 61635 72649 83219 94156
4th Prize Rs.200/-
3768 4042 4080 4388 4474 5087 5936
6420 6806 9767
5th Prize Rs.100/-
1214 2162 3589 5620 6643 7648 7770
8592 8984 9414
6th Prize Rs.50/-
0002 1429 2838 4408 5758 6726 8773
0030 1548 3117 4640 5820 6736 8827
0045 1609 3130 4832 5841 6738 9029
0075 1663 3310 4880 6077 6891 9134
0122 1667 3440 4888 6108 7162 9313
0159 1763 3503 5107 6159 7412 9388
0490 2036 3802 5157 6308 7718 9754
0587 2102 3811 5313 6344 7768 9779
0626 2115 3829 5387 6349 7780 9811
0765 2223 3848 5503 6402 8070 9906
0832 2348 3889 5587 6469 8110
0942 2398 3912 5591 6474 8255
1008 2543 4055 5639 6547 8447
1171 2553 4068 5705 6662 8555
1406 2561 4361 5755 6675 8569

# రేపే ప్రయోగం

≫ తొలి అపజయం వారిని నిరాశపరిచింది. రాకెట్‌లోని షార్‌లో తయారైన మూడు ఘన ఇంధన మోటార్లు సక్రమంగా పనిచేసినప్పటికీ శీర్షభాగంలో ఉన్న విటిఎంలో తలెత్తిన సెన్సార్ సమస్య వల్ల అప్పటి ప్రయోగం విఫలమైనట్లు ఇస్రో ఒక అంచనాకు వచ్చింది. ప్రస్తుతం ఘన ఇంధన మోటార్లు మాత్రమే కాకుండా వెలాసిటి ట్రిమ్మింగ్ మాడ్యూల్ (విటిఎం)ను కూడా సక్రమమైన రీతిలో పనిచేసే విధంగా శాస్త్రవేత్తలు నిశితంగా గమనిస్తున్నారు. 50 లీటర్ల ద్రవ ఇంధనం కలిగిన ఈ విటిఎం ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టే సమయంలో కీలకపాత్ర పోషిస్తుంది.

**సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు**

ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి మూడురోజుల ముందు నుంచే షార్‌లో ఎస్ఎస్ఎల్‌వి ప్రయోగ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆధ్వర్యంలో ఈ సారి గురితప్పకుండా ఈ రాకెట్‌ను ప్రయోగించాలని చూస్తున్నారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి గురువారం మధ్యాహ్నం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వహించి ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. ఘన ఇంధన దశలు ఎక్కువగా ఉన్న కారణంగా ఇప్పటికే ఆ దశలను ఇంధనంతో నింపిన కారణంగా కౌంట్‌డౌన్ సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ కారణంగా ప్రయోగానికి ముందు మాత్రమే కౌంట్‌డౌన్ మొదలుపెట్టి అనంతరం రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తున్నారు. ఈ సారి వీక్షకులను కూడా అనుమతించడంతో ప్రయోగాన్ని దగ్గరుండి చూసేందుకు పలువురు ఉత్సాహ పడుతూ తమ పేర్లు నమోదు చేసుకుంటున్నారు.

# సంప్రదించలేదు..

≫ రాష్ట్ర ప్రభుత్వానిదేనని రాజ్యసభలో తెలిపారు. ఇందులో కేంద్రం, న్యాయ వ్యవస్థలు చోరబడలేవని వివరించారు. రెండు, మూడు రాజధానుల ప్రధాన ఉద్దేశం పాలనా వికేంద్రీకరణే అన్నారు. అధికారం ఒకే చోట కేంద్రీకృతం కాకుండా అన్ని ప్రాంతాలు మిగతా వాటితో సమంగా అభివృద్ధి చెందాల్సివుంది. రాజధాని నిర్ణయాంశం అంతా రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.

## రాజ్యసభ అధ్యక్ష పీఠంపై ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాజ్యసభ ప్యానల్ వైస్ చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి సభా కార్యకలాపాలను సజావుగా నడిపించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చలో పలువురు ఎంపీలకు మాట్లాడే అవకాశం కల్పించారు అంతకు ముందు గత ఏడాది ఆగస్టు లో జరిగిన వర్షాకాల సమావేశాల్లో విజయసాయిరెడ్డి మొట్ట మొదటి సారిగా అధ్యక్ష పీఠంపై కూర్చునే అవకాశం దక్కించుకున్నారు.

## వారం - వర్జ్యం

**9-2-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
చవితి తె.05-21; ఉత్తర ఉా.08-29
వర్జ్యం తె.05-18 ల
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** వృత్తి విద్యా రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వాహన యోగం.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**కర్కాటకం:** ఊహించని వార్తలు వింటారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండండి. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**తుల:** శుభ వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలుంటాయి. గృహ యోగం.

**వృశ్చికం:** వ్యాపారులకు పోటీ ఎదురైనా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. రుణాలు మంజూరు.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. గృహ ప్రాప్తి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా ఉంటే మంచిది.

**మీనం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కుటుంబ ఖర్చులధికం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కృష్ణానదిపై మరో వంతెన

**విజయవాడ, ఫిబ్రవరి8, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ మీదుగా కృష్ణానదిపై మరో వంతెన నిర్మాణానికి పూర్వరంగం సిద్ధమవుతుంది. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో చర్యలు ఆరంభమయ్యాయి. విజయవాడ తూర్పు వైపునుంచి కృష్ణాజిల్లా పొట్టిపాడునుంచి గుంటూరు జిల్లా కాజ వరకు మొత్తం 49.3కిమీ మేర బైపాస్ రోడ్డు నిర్మించేందుకు నిర్దేశించిన ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఈ ప్రాజెక్టుకు రూ.4,607.80 కోట్లు వ్యయం అంచనా వేసారు. విజయవాడ పశ్చిమ వైపు నుంచి చిన్న అవుటపల్లి దగ్గర నుంచి గొల్లపూడి మీదుగా కాజ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. తూర్పు వైపు నుంచి మరో బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఈ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం తెలిపింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) ఎలైన్‌మెంటును ఖాయం చేసింది. డీపీఆర్‌ను సిద్ధం చేయించే పనిలో పడింది. తొలుత తూర్పు బైపాస్ రోడ్డు 40కిమీటరు పరిధికి అంచనా వేసారు. అయితే ఈ పరిధి 49.3కి విస్తరించే అవకాశం ఉంది. దీనిని అనుసరించి కృష్ణా జిల్లాలో 29.5 కిలో మీటర్లు, గుంటూరు జిల్లాలో 19.7కిమీ మేర విస్తరించి ఉంటుంది. 100కిమీ వేగంతో వాహనాలు ప్రయాణం చేయడానికి వీలుగా ఈ రహదారి నిర్మాణం జరుగుతుంది. ఇప్పటి ఎలైన్‌మెంట్‌ను అనుసరించి రోడ్డువరకు నిర్మాణ వ్యయం రూ.2,215.48 కోట్లు అవుతుంది. 295 ఎకరాల భూమి సేకరణకు 1,176.08కోట్లు, విద్యుత్తు స్తంభాలు, కాల్వలు పక్కకుమార్చేందుకు రూ.39.41 కోట్లుఅవుతుంది. జీఎస్టీ రూ.1,176 కోట్లు కలిపి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.4,607.80కోట్లు అవుతుందని అంచనా వేసారు.

# ప్రమాదం

≫ బయలు దేరి గుంటూరు ఏసీకి తరలించారు. తిరుగు ప్రయాణంలో రోడ్డుపై పొగమంచు దట్టంగా పట్టడంతో నెమ్మదిగా వాహనాన్ని నడుపుకుంటూ వినుకొండవైపు వస్తున్నారు. వాహనం పాతమాగు లూరు సమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న గుంతకల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్ ఢీకొట్టింది. క్యాబిన్‌లో ఉన్న ఇరువురి తలలకు బలమైన గాయాలు కావడంతోఅక్కడి కక్కడేకన్ను మూశారు. సంతమాగులూరు ఎస్సై నాగశివవారెడ్డి, ఏఎస్సై శ్రీనివాసరావులు తన సిబ్బందితో ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# పాపులారిటీ కోసమే మంత్రి పెద్దిరెడ్డిపై విమర్శలు

-టిడిపి హయాంలోనే అక్రమ దందాలు
-నారా లోకేష్ వ్యాఖ్యలపై టిటిడి బోర్డు సభ్యుడు పోకల మండిపాటు



తిరుపతిరూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:
తెలుగుదేశం పార్టీ హయాంలోనే అక్రమ దందాలు, భూ ఆక్రమ ణలు, అవినీతి ఎక్కువగా జరిగాయని టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ ఆరోపించారు. పాపులారిటీ కోసమే రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై నారా లోకేష్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లాలో లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మంత్రి పెద్దిరెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలపై ఆరోణలను కొట్టి పారేశారు. బుధవారం టిటిడి బోర్డు సభ్యుడు పోకల మాట్లాడుతూ జిల్లాకే తలమానికంగా ఉన్న పెద్దిరెడ్డిపై ఆరోపణలు చేస్తే పాపులారిటీ వస్తుందనే ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కుప్పంలో 30 ఏళ్ల టిడిపి జెండాను పెకలించిన, వైకాపా జెండాను పాతిన మంత్రి పెద్దిరెడ్డిపై నిరాధార, కక్ష్యపూరిత ఆరోపణలు చేస్తే ప్రజలు హర్షించరని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళా తహశీల్దార్ ఇసుక మాఫియాకు అడ్డు తగి లిందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తహశీల్దార్‌ను అడ్డును తొల గించే ప్రయత్నం చేసారన్నారు. టిడిపి అధికారంలో ఉన్న సమ యంలో అక్రమ ఇసుక రవాణా, ఎర్ర చందనం అక్రమ రవాణా, మైన్స్ వంటి దందాలు జరిగిన విషయం జగమెరిగిన సత్యమన్నారు. చంద్రబాబు లాగా దోచుకోండి - దాచుకోండి లాగా కాకుండా, ముఖ్యమంత్రి జగన్ చేయలేదని, రాష్ట్రంలో పాలన పారదర్శకంగా ఉందన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో పది మంది కూడా జనం లేక విలవిల పోతుందన్నారు. నారా లోకేష్ రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తే వాకింగ్ పాదయాత్ర కాస్తా రన్నింగ్ అవుతుందని హెచ్చరించారు.

## పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేసిన జగన్!

-టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం



తిరుపతి ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:
పేద, బడుగు, బలహీన వర్గాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు విదేశీ విద్యను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దూరం చేశారని టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం మండిపడ్డారు. పేదలకు విదేశీ విద్యను దూరం చేయడాన్ని నిరసిస్తూ బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట టిడిపి తిరుపతి పార్లమెంట్ బిసి, ఎస్సీ సెల్ విభాగాల నేతల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రుద్రకోటి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల పేద విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి స్వేచ్ఛను కల్పించడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం గత మూడున్నరేళ్లుగా పేదలను విదేశీ విద్యకు దూరం చేసేలా నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. అనంతరం బిసి, ఎస్సీ సెల్ నేతలతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీపతిబాబు, బిసి సెల్ నాయకులు సత్యవతి, విశ్వనాథం, తులసీదాస్, అశోక్,, జగన్నాథం, నటరాజ్, కల్లూరిశ్రీనివాసులు, గోపినాథ్, వెంకటసుబ్బయ్య, చుక్కలరమేష్‌బాబు, పాల్గొన్నారు

## యువగళానికి విరాళాలు

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం నారాలోకేష్ పాదయాత్రకు విశేష స్పందన వస్తుందని నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి వివరించారు. బుధవారం ఆయన ఏర్పేడు మండల తెలుగుదేశం ఇన్‌చార్జి పొన్నారావును కలిసారు. ఈ సందర్భంగా పొన్నారావు రూ.50 వేలు యువగళానికి విరాళంగా అందించారు. వారితో పాటుమండలనాయకుడుశివశంకర్‌రెడ్డి, మాజీమార్కెటింగ్‌కమిటి చైర్మెన్ చెంచయ్యనాయుడు పాల్గొన్నారు.

## 20 నుంచి మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ప్రారంభం..

తొట్టంబేడు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



ఈనెల 20వతేదీ నుంచి 'మా నమ్మకం నువ్వే జగన్..' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూదన్‌రెడ్డి తెలిపారు. సచివాలయ, కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, మరియు కొత్తగా నియమితులైన గృహసారథులు కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఎంఎల్‌ఏ తనయ బియ్యపుపవిత్రారెడ్డి హజరయ్యారు. అనంతరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుంచి ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న ప్రభుత్వం ప్రజా మద్దతు సేకరించి స్లిప్‌లను అందజేసి వారి అభిప్రాయాలను తెలుసుకుంటారన్నారు. మంగళవారం మండలంలోని సింగమాల గ్రామంలోని కెసిఆర్‌ఆర్ కళ్యాణమండపంలో జరిగిన తొట్టంబేడు వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు మరియు గృహ రథసారథులతో సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్న ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతమేరకు చేరాయో తెలుసుకునేందుకు సులభతరంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వానికి ప్రజా ప్రభుత్వానికి తేడా తెల్లంఅవుతుందన్నారు. ఎంఎల్‌ఏ తనయ బియ్యపుపవిత్రారెడ్డి మాట్లాడుతూ తొట్టంబేడు మండలం మధన్న అడ్డా అని ఈసారి వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తొట్టంబేడు మండలం నుంచి వచ్చేలా చేస్తామని చేయలేనిది తన తండ్రి బియ్యపు మధుసూధన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. కార్యక్రమంలో జెసిఎస్ ఇన్‌ఛార్జి భక్తవత్సలం, చంద్రయ్య నాయుడు, శ్రీరాములురెడ్డి, చంద్రయ్యయాదవ్, కొన్నలి రమేష్, గురవారెడ్డి, చింతారాజేంద్ర, జీవినాయుడు, సుబ్రమణ్యంయాదవ్, ప్రేమ్‌నరసింహనాయుడు, ప్రకాష్, ఓంకార్, పెరుమాల్, సుబ్రమణ్యంనాయుడు, వెంకీ, కోఆప్షన్‌సభ్యుడ ప్రేమ్‌కుమార్, భాస్కర్, సుబ్బయ్య, గంగాధరం పాల్గొన్నారు.

## అందరిని కలుపుకొని అందర్ని భాగస్వాములు చేస్తూ . . .

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో కొత్త వరవడిని తీసుకురావటానికి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కృషి చేస్తున్నారు. గతంలో ఆహ్వాన పత్రికలను అధికారులు ధర్మకర్తల మండలి దేవస్థానం ఉద్యోగుల ద్వారా పంపేవారు. అయితే ఈ సారి విఐపిలకు ఆహ్వాన పత్రికలను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వ్యక్తిగతంగా కలసి అందిస్తున్నారు. ఈ నేపధ్యంలో బుధవారం మాజీ శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాగీక్లారా, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొండుగారిశ్రీరామమూర్తి కుటుంబసభ్యులకు అలాగే పిఆర్‌మోహన్; కోలా ఆనంద్‌కుమార్ కుటుంబసభ్యులకు ఆహ్వాన పత్రికలను అందించారు. అలాగే పట్టణ ప్రముఖులు పివిఆర్ పరిశ్రమల అధినేత పరమేశ్వరరావు, స్కిట్ కళాశాల మాజీ చైర్మెన్ గురుద శరధన్, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, టౌన్‌బ్యాంక్ చైర్మెన్ శెట్టిపల్లి సురేష్‌లను కలసి వ్యక్తిగతంగా ఆహ్వానించారు. చైర్మెన్ అంజూరు శ్రీనివాసులుతో పాటు ఆలయ అధికారి నాగభూ షణం నాయక్, ప్రత్యేక ఆహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, వైకాపా నాయకులు కొండూరు నరసిం హారాజు, భాస్కర్ ముదిరాజ్, బాలాగౌడ్, సునీల్, తేజ తదితరులు పాల్గొన్నారు. విఐపిలకు ఆహ్వాన పత్రికలతో పాటు స్వామి అమ్మవార్ల దుశ్శాలువలతో సత్కరించారు. అలాగే స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## నవరత్నాలు నిరుపేదలకు వరాలు..ఎంఎల్‌ఏ

తొట్టంబేడు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



నవరత్నాలు నిరుపేదలకు వరాలని ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి అన్నారు. గడపగడపకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కాసరం సచివాలయ పరిధిలోని కాసరం, కొత్తహరిజనవాడ, పాతహరిజనవాడ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎంఎల్‌ఏకు ప్రజలు, నాయకులు బ్రహ్మరథం పట్టి క్రేన్‌తో భారీపూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ ప్రతి ఇంటింటికి వెళ్ళి ప్రజలు, వృద్దులు, యువత సమస్యలను తెలుసుకుంటూ ముందుకుసాగారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా, లేదా అని తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండలపార్టీఅధ్యక్షుడుఉన్నంవాసుదేవనాయుడు, కాపిరెడ్డి డిల్లీబాబురెడ్డి, రాఘవులు, సర్పంచ్ మునెమ్మ, వెంకటేశులు, శంకరయ్య, గురుమూర్తి, ప్రభాకర్, సురేష్, మహదేవరెడ్డి, రఘునాధరెడ్డి, మహేష్, చంద్రయ్య, మోహన్‌కిషోర్‌నాయుడు, కన్నలిభాస్కర్‌రెడ్డి, కనపసర్తి ప్రసాద్, అశోక్, పొయ్య, మణి, ప్రసాద్, కోవిచంద్రయ్యనాయుడు, శ్రీనివాసులు, అంజూరురఘురామయ్య, భాస్కర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, రాజేంద్ర, మునిరాజ, మరియు మండలాధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాల్గొన్నారు.

## వైసిపి తీర్థం పుచ్చుకున్న మహావీరపురం వాసులు

విజయపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



మండలంలోని మహావీరపురంలో టిడిపి, కాంగ్రెస్ పార్టీల నుంచి సుమారు 40 కుటుంబాల్లోని కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే డి.గోపాలరాజు తనయుడు మోహన్‌రాజు ఆధ్వ ర్యంలో వైసిపి నాయకుడు కుమారస్వామిరెడ్డి సమక్ష ంలో బుధవారం వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలే పార్టీలోకి రావడానికి దోహదపడ్డాయన్నారు. గ్రామంలో గజేంద్ర, వెంకటరమణ, లోకయ్య, మురళి తదితరులు యువతను ఆకర్షింపచేసి పార్టీలోకి రావడానికి దోహదపడ్డారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జమున, వైస్ ఎంపిపి దశరధరాజు, ప్రధానకార్యదర్శిమునికృష్ణ, నాయకులుశేఖర్‌రాజు, నారపరాజు, నారాయణరాజుపాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గుండెపోటుతో మృతి

విజయపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన నిండ్రలో శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ మేఘవర్ణంనాయుడు (73) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన ఆలయ నిర్మాణం, కార్యాచరణ పనులకు సంబంధించి 30 సంవత్సరాల పాటు సేవలందించారు. గురువారం ఉదయం 10 గంటలకు దహన క్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ పార్టీ నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎల్లసముద్రంలో రీ సర్వే ప్రారంభం

విజయపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

మండలంలోని మాధవరం పంచాయతీ ఎల్లసముద్రంలో బుధవారం రీ సర్వేను సర్పంచ్ మమతా శ్రీరాములురెడ్డి ప్రారంభించారు. పంచాయతీలో అందరి భూములు సర్వే చేసి నివేదికను తహశీల్దారుకు సమర్పిస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరు రీ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

రేణిగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం చైతన్యపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం భారతీయ వ్యవసాయ నైపుణ్య శిక్షణ మండలి, న్యూ ఢిల్లీ సహకారంతో స్వయం ఉపాధి కోసం తిరుపతి, చిత్తూరు జిల్లాలకు చెందిన 18 నుంచి 40 సంవత్సరాల వయసు కలిగిన యువతకు స్వయం ఉపాధిపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు తెలిపారు. శిక్షణలో పెరటి కోళ్ళ పెంపకం, సేంద్రీయ పద్ధతిలో కూరగాయల సాగు, పుట్టగొడుగుల పెంపకంపై 25 రోజుల శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో ఉచితంగా భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 25 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికెట్ సహాయంతో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాల్లో స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర సమాచారం కొరకు పెరటి కోళ్ళ పెంపకం శిక్షణ కోసం డా. డి. అనూష(9121968292), సేంద్రీయ పద్ధతిలో కూరగాయల పెంపకం శిక్షణ కోసం పి.ఎస్.సుధాకర్(9908836684), పుట్ట గొడుగుల పెంపకం శిక్షణ కోసం డా. ఏ.బీ.శ్రీలత(8074006322)లను పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులతో ఆదర్శ పంచాయతీ చేస్తా - లక్ష్మీపతిరెడ్డి

రేణిగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆశీస్సులతో విప్పమాను పట్టెడను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి అన్నారు. తన జన్మదినాన్ని లక్ష్మీపతిరెడ్డి నిరాడంబరంగా బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చిన్న పిల్లల మధ్య జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలకు మిఠాయిలు, చాక్లెట్లు పంపిణీ చేశారు. పలువురు అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది సర్పంచ్‌ని శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆశీస్సులతో వైసీపీ మండల ఇన్‌చార్జి పవిత్రారెడ్డి సూచనల మేరకు ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి సహకారంతో విపమానుపట్టెడను ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా తెలిపారు.

## పేదల పాలిటపెన్నిధి మదన్న

రేణిగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



ఆపదలో పేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దేవునితో సమానమని రేణిగుంట సర్పంచ్ నాగేశం, పట్టణ వైసీపీ అధ్యక్షుడు ప్రభాకర్ సంయుక్తంగా అన్నారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పంపిన పదివేల రూపాయల నగదును బుధవారం మృతురాలు బుజ్జమ్మ కుటుంబానికి వైసీపీ నేతలు అందజేశారు. పంచాయతీ పరిధిలోని 18వ వార్డు ఓల్డ్ చెక్‌పోస్టులో నివాసం ఉంటున్న పేద కుటుంబానికి చెందిన బుజ్జమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వార్డు మెంబరు ఇన్నానాథన్ అభ్యర్థన మేరకు పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ గ్రామ సర్పంచ్ నాగేషం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులకురూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుందరరామూర్తి, వైసీపీ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు అరుణ్, సచివాలయ కన్వీనర్ నవీన్, గ్రామస్థులుదేవా, జేమ్స్, మురుగతదితరులుమృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ పానుభూతి తెలిపారు.

## మన జగనన్నను మరలా సిఎంగా గెలిపించుకోవాలి

- ఎమ్మెల్యే ఆదిమూలం

కేవీబీ పురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



సమస్యలు పరిష్కరించి సంక్షేమ పథకాలను మంజూరు చేసే మన జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం మండల ప్రజలను కోరారు. బుధవారం కేవీబీపురం మండల కేంద్రంలోని ఎంపీడీవోకార్యాలయం వద్ద మండల కన్వీనర్, రాష్ట్ర హిస్టరీ అకాడమి డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి నందకుమార్ ఆధ్వర్యంలో అంజూరు, కండ్లూరు, ఆదరం, కోవనూరు, సూరమాల పూడి, ఎంఎ రాజులకండ్రిగ, తిమ్మ సముద్రం 9 సచివాలయాలకు సంబంధించిన సచివాలయాల కన్వీనర్లకు, గృహ సారథులకు, వలంటీర్లకు శిక్షణ అవగాహన సదస్సు 2వ రోజు నిర్వహించారు. మొదటి రోజు 19 సచివాలయాలకు గాను పది సచివాలయాలకు మొదటి రోజు జరిగిందని, 2వ రోజు 9 సచివాలయాల్లోని కన్వీనర్లకు గృహ సారథులకు చైర్మన్ కొండూరు శాస్త్రి రాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని మాట్లాడుతూ సచివాలయం కన్వీనర్లకు గృహ సారథులకు, మండల సచివాలయ కన్వీనర్ అధ్యక్షుడిగా శాస్త్రి రాజు ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు పూర్తి శిక్షణ పొందిన తరువాత ప్రతి రోజు ఉదయం ఒక సారి, సాయంత్రం మరో సారి చొప్పున రోజుకు రెండు సార్లు అవగాహన కల్పించాలని తెలియజేశారు. రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పథకాలు చాలా ఆకర్షణవంతగా ఉన్నాయని మనమందరం మరలా రెండో సారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు వైసీపీ పార్టీని బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గౌనిపురం రాముమర్మ, ముదిరాజ్ సంఘం రాష్ట్ర డైరెక్టర్ ధరణి, ధనంజయరెడ్డి, లాల్ బాబుయాదవ్, అగ్రహారం హరిబాబురెడ్డి, హరి, యూత్ అధ్యక్షులు జగదీష్, అరుణ్ పర్వతాల బాలసుబ్రహ్మణ్యం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాముమర్మ, సత్యవేడు మండల మహిళా అధ్యక్షురాలు బుర్ర మాధవిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు గాలి రమాప్రభ, వైస్ఎంపీపీ సరస్వతి, దేరాల శ్రీనివాసులు, ఎంపీటీసీ మూర్తి మునెమ్మ, సుబ్బయ్య, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూ పూడి ప్రభాకర్ రావును కలిసిన అంబేడ్కర్ స్టార్ కృష్ణ

రేణిగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేడ్కర్ స్టార్ కృష్ణ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సాంఘీక న్యాయ సలహాదారు మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావును తిరుపతి విమానాశ్రయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. దళితుల సమస్యల పరిష్కారం పట్ల గతంలో మాదిరి శ్రద్ధ వహించాలని జూపూడికి అంబేడ్కర్ స్టార్ కృష్ణ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు చలపతి, బాలకృష్ణ, ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలను పనిలోకి పంపకండి

రేణిగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

బడి పిల్లలను పనులకు పంపడం నేరమని ప్రగతి కో-ఆర్డినేటర్ తులసిరామ్‌రెడ్డి అన్నారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ, తిరుపతి ఆధ్వర్యంలో రేణిగుంట మండలంలోని పలు గ్రామాల్లో నాగేశ్వరరావు కళా బృంద అవగాహన కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ప్రగతి కో-ఆర్డినేటర్ తులసిరాంరెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే దేశం, కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అభివృద్ధికి మూలధనం మానవ వనరులే అన్నారు. అభివృద్ధిలో కీలకమైన పిల్లలు బడిలో ఉండవలసిన వయసులో బడి బయట ఉండి ఎందరో ఏదో ఒక పనిలో మగ్గుతున్నారన్నారు. 18 సంవత్సరాల లోపు వయసు ఉన్న బాలలు అందరూ చదువుతో పాటు ఆడుతూ పాడుతూ ఆహ్లాదకర వాతావరణంతో బాలల హక్కులు, సంతోషంగా అనుభవించాలన్నారు. కార్యక్రమంలో ప్రగతి జయలక్ష్మి, కమ్యూనిటీ కార్యకర్త రెడ్డి లక్ష్మి, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బలిజ భవన్ పరిరక్షణ పనులు

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:

స్థానిక నరసింహతీర్థం రోడ్డులోని ఆక్రమణకు గురవుతున్న బలజ భవన్ స్థలాన్ని పరిరక్షించడానికి బలిజ జేఏసి అధ్యక్షుడు నీలం బాలాజి, కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మరియు గాజుల బలిజ సంఘం అధ్యక్షుడు ఆళ్వార్ మురళిల ఆధ్వర్యంలో బుధవారం ఉదయం చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాక్రాంతమవుతున్న బలిజ భవన్ పరిరక్షణకు చర్యలు చేపట్టడం భవన నిర్మాణానికి నాంది అన్నారు. బలిజ భవన్ భవన నిర్మాణం పూర్తి చేసి తిరుపతి బలిజలకు అంకితం చేయాలనేది తమ ధ్యేయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా॥కరుణానిధి, దుద్దేల బాబు, పసుపులేటి సురేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## యథాప్రకారం ఉత్సవం నిర్వహించండి

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే గ్రామోత్సవం ఊరేగింపును గతంలో లా నిర్వహించాలని గ్రామస్తులు కోలా నాగార్జున్ టిటిడి ఇఒకు ఓ వినతి పత్రం సమర్పిస్తూ ఉత్సవం కోసం తమ తల్లిదండ్రుల సమాధులను తొలిగించామన్నారు. బ్రహ్మోత్సవాలు, పవిత్రోత్సవాలకు సహకరించామన్నారు. అయితే గత రెండేళ్లుగా గ్రామోత్సవం వివాదాస్పదంగా మారిందన్నారు. 2018లో నిర్వహించినట్లు గ్రామోత్సవం నిర్వహించాలన్నారు. కాబట్టి ప్రస్తుతం ఉత్సవాలను యథావిధిగా నిర్వహించాలని గ్రామస్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించాలని కోరారు.

# తిరుపతి డివిజన్

## పాల పదార్థాల తయారీపై శిక్షణ

తిరుపతిరూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలోని డైరీ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో మిగులు పాలు తయారీపై విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇచ్చారు. ఐ కార్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి ఎస్సీ విద్యార్థులు వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు డీన్ ఆఫ్ డైరీ సైన్సెస్ డాక్టర్ జె.సురేష్ తెలిపారు. మిగులు పాల ద్వారా పాల పదార్థాలను ఏవిధంగా తయారు చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ గుప్తా, రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల 30వ వార్షికోత్సవం

తిరుపతి (విద్య), ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో వేడుకగా 30వ కళాశాల వార్షికోత్సవం ఘనంగా బుధవారం నిర్వహించారు. కళాశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా టిటిడి జేఈవో సదాభార్గవి, గౌరవ అతిథిగా టిటిడి డీఈవో డాక్టర్ ఎం. భాస్కర్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి అధ్యక్షత వహించి, ముందుగా అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేయించి, ఈ వార్షిక సంవత్సరంలో జరిగినటువంటి కళాశాల పురోగతిని, విద్యా, సాంస్కృతిక, క్రీడా, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, సహ పాఠ్యాంశాలను, కళాశాలలో జరిగే ఇతరత్రా కార్యక్రమాలన్నింటినీ ఎంతో సమగ్రంగా నివేదించి, జేఈవో, డిఈవో చేత ప్రముఖ చిత్రకారులు కిరణ్ కుమారి గీసిన ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను, విద్యార్థినులకు నూతనంగా ఈ లెర్నింగ్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించారు. జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారు మన పట్ల అనురాగ ప్రేమను ఇస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందంటూ, టిటిడి విద్యా సంస్థలు నిర్వహిస్తున్నటువంటి ఎన్నో కార్యక్రమాల్ని విద్యార్థులంతా అందిపుచ్చుకుని కేవలం అకడమిక్ పరంగానే కాక పోటీ పరీక్షల్లో కూడా రాణించాలని, అందుకు అనుగుణంగా మన చదువు కొనసాగించాలని, చదువు అనేది రేపు తరాన్ని బావి బాటలో నడిపే అద్భుత శక్తి అని, మీ అమ్మ లాంటి భువనేశ్వరి నాయకత్వంలో మీరంతా స్త్రీ శక్తి స్వరూపులుగా మారాలని, ధార్మిక సంస్థలో చదువుతున్న మీరు చదువుతో పాటు కొన్ని లలిత కళల నైనా అలవర్చుకోవాలని, భగవద్గీత విష్ణు సహస్రనామాల్ని ప్రతి విద్యార్థిని నేర్చుకుని ఇక్కడి నుంచి వెళ్లాలని, సనాతన సాంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. డిఈఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఏదైనా సంస్థ అభివృద్ధి చెందాలంటే అందుకు పటిష్టమైన నాయకత్వం అవసరమని అలాంటి నాయకత్వంలో విద్యార్థులు అన్ని రకాలుగా పురోగతిసాధిస్తారని తెలిపారు. పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహదేవమ్మ మాట్లాడుతూ ప్రతిక్షణం మన మనసుని నిగ్రహంగా ఉంచుకుని చదువు పట్ల ఇష్టంగా ఉండాలని మన చదివే మనల్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు డా. ప్రేమావతి, డాక్టర్ మీనా కుమారి, ప్రముఖ చిత్రకారురాలు కిరణ్ కుమారి, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## కన్నెమ్మ కుటుంబానికి న్యాయం చేయండి.

వడ్డెర సంఘం నాయకుడు శ్రీరామ్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



బీరమాకుల కండ్రిగలో అగ్రవర్ణాల వేధింపులకు గురై ఆత్మ హత్యకు పాల్పడిన కన్నెమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని వడ్డెర సంఘం నాయకుడు శ్రీరామ్ కోరారు. బుధవారం బాధితులతో కలసి తహశీల్దార్ జి.సి.వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలు గడుస్తున్నా కన్నెమ్మ కుటుంబానికి న్యాయం చేయకపోవడం బాధాకరమన్నారు. అధికారుల చుట్టూ అర్జీలు పట్టుకుని తిరుగుతున్నా స్పందించకపోవడమేంటని ప్రశ్నించారు. ఎంతో మంది ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని వినియోగించుకుంటున్నా పట్టించుకోవడం లేదన్నారు. బాధితుల గ్రామంలో రెవెన్యూ సమస్యలు అనేకం వున్నాయనీ, అక్కడ శ్మశాన వాటికకు స్థలం సైతం లేదంటూ అధికారులు మాటదాటవేస్తున్నట్లు వాపోయారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు టి.అమర్‌నాథ్, బాలాజీ, మధన, జగన్, విజయ్‌కుమార్, రమేష్, రమణ, తరుమల, తదితరులు పాల్గొన్నారు.

## తిరువట్యం చేపలచెరువు వేలంపాట ద్వారా 4.96లక్షల ఆదాయం

నారాయణవనం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :



మండలంలోని తిరువట్యం పంచాయతీలోని తిరువట్యం ప్రాజెక్టులో చేపల పెంపకంపై వేలంపాట బుధవారం సర్పంచ్ నాగూరు అధ్యక్షతన జరిగింది. ఈ వేలంపాటలో తిరువట్యం దళితవాడకు చెందిన కె శేఖర్ అత్యధికంగా 4.96లక్షల రూపాయాలకు దక్కించుకున్నారు. ఇప్పటి వరకు ఈ చెరువు వేలంపాట ద్వారా అత్యధిక ఆదాయం రావడం ఇదే ప్రథమమని ఈ ఆదాయంతో చెరువు, గ్రామ అభివృద్దికి ఉపయోగించుకుంటామన్నారు. స్థానిక ఎస్ఐ ఎం పరమేష్‌నాయక్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. ఈ వేలంపాటలో ఇఓపిఆర్‌డి డాక్టర్ వేణయ్య, వైకాపా మండల కన్వీనర్ ఇ సొరకాయులు, ఉపసర్పంచ్ చీరాలయ్య, పంచాయతీ కార్యదర్శులు కిషోర్‌కుమార్‌రాజు, చంద్రమౌళి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిటిడి అటవీ కార్మికుడికి సిఐటియు నివాళి

తిరుపతి ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



టిటిడి అటవీ కార్మికుడు పద్మనాభం మృతికి చిగురువాడలోని మృతుని స్వగృహంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి టిటిడి అటవీ కార్మికుల యూనియన్ నేతల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. అనంతరం మురళి మాట్లాడుతూ టిటిడి అటవీ కార్మికుల యూనియన్‌లో పద్మనాభం చురుగ్గా వ్యవహరించేవారన్నారు. అటవీ కార్మికు ల సమస్యల పరిష్కారంకై జరిగిన అన్ని పోరాటాల్లో పద్మనాభం ఎనలేని కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి మరణం యూనియన్‌కు తీరని నష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అటవీ కార్మికుల యూనియన్ నేతలు ఈశ్వర్‌రెడ్డి, సురేష్, సురేంద్ర, మునికృష్ణలతో పాటు అటవీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



పుత్తూరు మండలంలోని జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఉగాది లోపు పనులు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయాలని ఎంపీడీవో ఇందిరమ్మ సూచించారు. బుధవారం ఆమె మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ సదాశివ ఎస్టీ కాలనీ సమీపంలోని జగనన్న కాలనీలో సర్పంచ్ విరిత దేవేంద్రరెడ్డితో కలసి పర్యటించారు. అక్కడ జరుగుతున్న గృహ నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులకు నిర్మాణాలను పూర్తి చేయాలని తెలిపారు. వైసీపీ నాయకులు దేవేంద్రరెడ్డి సహకారంతో జగనన్న కాలనీలోనిర్మాణాలు పూర్తి చేయడం అభినందనీయమన్నారు. అలాగే ఇక్కడ మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలోనే గృహ లబ్ధిదారులకు సౌకర్యవంతంగా తాగునీటి వసతితో పాటు సీసీ రోడ్లు, విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు, మురుగునీటి కాలువల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముని నరేష్‌కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనుదీప్, వైసీపీ నాయకులు దేవేంద్రరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలి

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా తెలియజేయాలని బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఎం.నిషిధరాజు తెలిపారు. బుధవారం పుత్తూరు మండల కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిషిధరాజు మాట్లాడుతూ మన మోదీ ఎన్నో పథకాలు విద్యార్థులకు, మహిళలకు బేటి బచావో, భేటి పదో, సురక్ష మాతృ అభియాన్, మహిళా శక్తి కేంద్ర, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, మాతృ వందన యోజన, ఇలా పలు పథకాలు మన మహిళలకు కేటాయించారు. పార్టీ బలోపేతానికి వివిధ మోర్చాల కమిటీలు, అలాగే బూత్ స్థాయిలోకృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా కార్యకర్తలకు తెలియజేయాలని పేర్కొన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలభారతీయజనతాపార్టీతరపునసన్నగాదయాకర్‌రెడ్డినిగెలిపించుకోవాల్సిందిగా కోరారు. సమావేశంలో బీజేపీ పుత్తూరు మండలం అధ్యక్షుడు శ్రీధర్, జిల్లా టీచర్‌సెల్ మెంబరు మేకల సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యదర్శి కోట కొండ బాబు, మండలంలోని రూరల్ పుత్తూరు మండలం ప్రధాన కార్యదర్శి మునస్వామి, ఉపాధ్యక్షుడమధు, మణికంఠ, బీజేవైఎంఅధ్యక్షుడుకిషోర్, ఓబీసీఅధ్యక్షుడుహరి, సీనియర్‌నాయకులు శేఖర్, చక్రపాణిరెడ్డి, రాజేంద్ర, సుబ్రహ్మణ్యం, బూత్‌అధ్యక్షులు, వివిధమర్చాలఅధ్యక్షులు, కార్యకర్తలుపాల్గొన్నా రు.

## విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



66వ రాష్ట్ర స్థాయి పోటీలు పట్టణంలోని ఎస్సీవీ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో రెండు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలు బుధవారం నాటితో ముగిసాయి. పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి అనేక మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలను 0/19 ఆర్గనైజింగ్ ఎస్‌జిఎఫ్ఐ కార్యదర్శి జయరామయ్య రాష్ట్ర ఆర్చరీ అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ చిత్తూరు జిల్లా కార్యదర్శి పివి.రమణ అధ్యక్షతన, అబ్జర్వర్ బి.సురేంద్రబాబు ఆధ్వర్యంలో క్రీడా పోటీలు హుందాగా జరిగాయి. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల్లోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధితో పోరాడుదాం : డాక్టర్ శ్రీహరి



తిరుపతినగరం,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్పర్శ కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమం అనంతసేవ మరియు జ్యోతి లెప్రసీ కాలనీలో జిల్లా క్షయ, కుష్టు అధికారి డాక్టర్ అరుణ, డాక్టర్ శ్రీహరిలు నివాళులర్పి ంచారు. అనంతరం డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే అంగవైకల్యం నుండి కాపాడుకోవచ్చునన్నారు. కుష్టు వ్యాధి బహుళ ఔషధ చికిత్సతో పూర్తిగా నయమవుతుందన్నారు. కుష్టు వ్యాధి వంశ పారంపర్యకాదని, వారి పట్ల వివక్షను విడనాడాలన్నారు. జిల్లా కుష్టు ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ అరుణ సులోచనదేవి మాట్లాడుతూ అంగవైకల్యం కలిగిన రోజు తీసుకోవాల్సి జాగ్రత్తలు, స్వీయ పరీక్షలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ హంసవర్ధిని, హీనా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, డాక్టర్ హేమంత్, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# తహశీల్దార్‌ను అడ్డుకున్న ఎస్సీకాలనీవాసులు



ఓజిలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : ఓజిలి మండలం పున్నేపల్లి ఎస్సీ కాలనీలో తహశీల్దార్ లాజరస్‌ను పలువురు అడ్డుకున్నారు. ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా రూ.16 లక్షల నిధులు అంగన్‌వాడీ భవనానికి మంజూరు చేసింది. భవనం నిర్మాణ పనులను అధికారులు ప్రారంభించారు. భవన నిర్మాణంలో భాగంగా పిల్లర్లు వేసేందుకు ఇనుప కమ్ముతను భూమిలో పాతారు. అప్పటి నుంచి భవన నిర్మాణ పనులను పలువురు కాలనీ వాసులు అడ్డుకుంటున్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డికి ఫిర్యాదు చేశారు. జెసి బాలాజీ ఆదేశాల మేరకు తహశీల్దార్ లాజరస్ పున్నేపల్లి ఎస్సీ కాలనీకి చేరుకొని అంగన్‌వాడీ భవనం పక్కన నివాసం ఉంటున్న లబ్ధిదారుల స్థలాలను సర్వే చేశారు. వారికి కేటాయించిన ఇళ్ల స్థలం వారికి సర్వే ఏసి దారి గతంలో ఏర్పాటు చేసిన విధంగానే చూపించారు. గతంలో వీరికి ఇళ్ల ముందు ఉన్న ఖాళీ స్థలాన్ని పంచాయతీ అనుమతితో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. ఈ భవనం మీదుగా దారి ఏర్పాట్లు చేయాలని పలువురు కాలనీవాసులు పట్టుబడుతున్నారు. కానీ అధికారులు సర్వే చేసి గతంలో ఇళ్లకు ఏర్పాటు చేసిన హద్దుల ప్రకారం రోడ్డు వైపు నడిచే విధంగా చర్యలు చేపట్టారు. తమకు ఈ భవనం ముందు మూడు అడుగులు దారి ఇవ్వాలని తహశీల్దార్‌ను ఘెరావ్ చేశారు. సర్వే ముగించుకొని కార్యాలయానికి వెళ్లేందుకు రోడ్డులోకి వస్తున్న తహశీల్దార్‌ను పలువురు అడ్డుకున్నారు. కొంతసేపు అధికారు లతో తీవ్ర వాగ్వివాదం జరిగింది. అధికారులు ఎంత సర్దిచెప్పినా వినిపించుకోకుండా అధికారులను అడ్డుకున్నారు. ఎస్ఐ డి.ఆదిలక్ష్మి తహశీల్దార్‌ను సురక్షితంగా గ్రామం నుంచి కార్యాలయానికి తీసుకొచ్చారు. అధికారులు వెళ్లిన తర్వాత అంగన్‌వాడీ భవన నిర్మాణం కోసం వేసిన పిల్లర్లను పలువురు ధ్వంసం చేశారు.

# అందరూ మెచ్చేలా సి.యం. జగన్ పాలన

**-పుదిపట్ల గడప గడపకు కార్యక్రమంలో ఎంపిపి మోహిత్‌రెడ్డికి ఘన సన్మానం**



తిరుపతిరూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి పాలన జనం మెచ్చేలా ఉందని తిరుపతిరూరల్ మండలా ధ్యక్షుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. పుదిపట్లలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపిపి మోహిత్‌రెడ్డిని వైకాపా నాయకులు బడి వెంకటేష్ యాదవ్ గజమాలతో సత్కరించారు. ముందు గా వైయస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ప్రతి గడపకు వెళ్ళి ప్రజా సంక్షేమ పథకాలు అమలుపై ఆరా తీసారు. లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందకపోతే సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పుదిపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చైతన్యపురం, బ్యాంకు కాలనీ, రజకుల కాలనీ, నందమూరి కాలనీ, అరుణమ్మకాలని, అరుంధతిపురం, గాంధీపురంలలో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు రూ.3.69 కోట్ల నిధులతో అభివృద్ది పనులు చేపట్టి నట్లు తెలిపారు. సి.సి. రోడ్లును, బి.టి.రోడ్లుకు రూ.1.48 కోట్లు, భవన నిర్మాణాలకు రూ.72.60 లక్షల వెచ్చించినట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో మాజీ ఎంపిపి చిలమంద మునికృష్ణ, చిగురువాడ గ్రామ పంచాయతి సర్పంచ్ ముచ్చెలి ప్రదీప్‌రెడ్డి, అవిలాల లోకనా థరెడ్డి, సాయిరాయల్, తుంటి సుధా యాదవ్ తదితరులు పాల్గొని సంఘీ భావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి విడుదల మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, పంచాయతీ నాయకులు గోపి, మహేంద్ర, మురళి, కోదండయ్య, దిలీప్, కృష్ణదాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని హుండీ ఆదాయం రూ.1.83కోట్లు



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని వివిధ హుండీల్లో భక్తులు 35రోజుల పాటు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుక లను బుధవారం ఇఒ విసాగర్‌బాబు పర్యవేక్షణలో లెక్కించారు.ఏ నెల కా నెల హుండీల్లో భక్తులు సమర్పిస్తున్న ఆదాయాలు గణనీయంగా పెరుగుతు న్నాయి. ఆలయంలో ప్రవేశ పెడుతున్న పలు సంస్క రణలతో ఆదాయాలు పెరుగుతున్నాయని చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం హుండీలను లెక్కించగా రూ.1,83,29, 810లు వచ్చినట్లు తెలిపారు. కాగా బంగారాన్ని భక్తులు కానుకగా చెల్లించారు,0.108.700 గ్రాములు వచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే వెండి నాగపడగల రూపంలో 549.475కిలోలు వచ్చినట్లు తెలిపారు. విదేశీ కరెన్సిలు యుయస్ఐ 49 సింగపూర్ 10,మలేషియా 34, ఆస్ట్రేలియా 24, ఇతర దేశాలకు సంబంధం చనవి 34 నోట్లు వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపులో డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి, అకౌంటెంట్ ప్రశాంత్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, శ్రీనివాసులురాజు, సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ తృణధాన్యాలు, చిరుధాన్యాల దినోత్సవం



తిరుపతి (విద్య), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : అంతర్జాతీయ తృణధాన్యాలు, చిరుధాన్యాల దినోత్సవాన్ని పురస్కరించు కుని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యా లయంలో బయోసైన్స్‌స్ సెరికల్చర్ విభాగం ఆజాదిక అమృత్ మహోత్సవ్ చొరవతో మన నిత్య జీవన విధానంలో సిరిధాన్యాల ప్రాముఖ్యత అనే అంశంపై కార్యశాల ఘనంగా నిర్వహించారు. వెబినార్ కన్వీనర్ ప్రొ.జి. సావిత్రి మాట్లా డుతూ తాత ముత్తాతల కాలంనాటి చిరుధాన్యాలు తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను, వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రకృతి వ్యవసాయం అవసరాన్ని వివరించారు. విశ్వవిద్యాలయ రిజిస్టర్ ప్రొ. ఎన్. రజని మంచి ధృడమైన శరీర నిర్మాణానికి ఎన్నో ఆరోగ్యకరమైన సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకోవడంలో చిరుధాన్యాలు ప్రముఖ పాత్రను పోషిస్తాయని తెలిపారు. స్కూల్ ఆఫ్ సైన్స్‌స్ డీన్‌ప్రొ. సుజాతమ్మ మాట్లాడుతూ చిరుధాన్యాలు పదివేల సంవత్సరాలుగా మానవ ఆహారంలో ఒక భాగమని, ఆధునిక ఆహారం మన జీవితాల్లోకి చేరడంతో ప్రకృతి ప్రసాధితాలను పక్కకు పెట్టామని తృణధాన్యాలు మంచి ఆరోగ్యకరమైన జీవితానికి చాలా అవసరమని తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ జెనిటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్ ఎస్‌వి అగ్రికల్చర్ కాలేజ్ రిసోర్స్ పర్సన్ ప్రొ. ఎం. శాంతి ప్రియ మాట్లాడుతూ చిరుధాన్యాలు తీసుకునే విధానాన్ని, ప్రజల జీవన విధానంలో వాటి వల్ల కలిగే ప్రయోజనాలను, నిత్య జీవితంలో వివిధ రకాల వ్యాధుల నివారణలో, వ్యాధినిరోధక శక్తిని పెంపొందించడంలో చిరుధాన్యాల పాత్రను తెలియజేసారు. నేచురల్ ఫార్మింగ్ ఎక్స్‌పర్ట్ పిచ్చాటూరు రీసోర్స్ పర్సన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని, ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యాన్ని వాటి ఉత్పత్తులను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు మమత, విజయకుమారి, సువర్ణలత, కెఎస్ శాంతి, శోభారాణి, హేమావతి, ఎ. రేఖ, హరిప్రియ, పరిశోధన విద్యార్థులు, విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బ్రాంజ్ మెడలిస్ట్ లావణ్యకు నగదు బహుమతి



తిరుపతి (క్రీడా), ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : త్రిసూర్, కేరళలో ఈ నెల 3 నుండి 5 వరకు జరిగిన 2వ ఉమెన్ సౌత్ జోన్ ఖేలో ఇండియా జూడో ఛాంపియన్‌షిప్‌లో జూనియర్ 78 కెజి విభాగంలో జిల్లా క్రీడాకారిణి బికె లావణ్య బ్రాంజ్ మెడల్ సాధించి ఈ నెల 11 నుంచి 15 వరకు సాయ్ సెంటర్, భోపాల్ మధ్యప్రదేశ్‌లో జరుగు ఉమెన్ ఖేలో ఇండియా జాతీయ జూడో చాంపియన్‌షిప్ 2023లో పాల్గొనుటకు అర్హత సాధించినందుకు జిల్లా జూడో సంఘం గౌరవాధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, మాస్ సంస్థ ఉపాధ్యక్షుడు మునిరెడ్డిలు అభినందించారు. కేరళలో జరిగిన సౌత్ జోన్ ఉమెన్ ఖేలో ఇండియాలో పాల్గొన్న 38 మందికి ఆర్థిక సహాయం అందించిన డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పోటీల్లో 1 బ్రాంజ్ మెడల్‌తో పాటు 12 అమ్మాయిలు 5 స్థానంలో రావడం ఆనందదాయకమని అన్నారు. రాజేష్ బ్రాంజ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు భోపాల్‌కి వెళుతున్న లావణ్యకు ఐదు వేల రూపాయిలు బహుమతి ఇచ్చి కోచ్ ఇ. గోపిని అభినందించారు. ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, ఒలంపిక్ క్రీడ అయినా జూడో అభివృద్ధికి మరిన్ని ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని కార్యదర్శి కిరణ్ కుమార్ తెలిపారు.

## అనుభవజ్ఞులైన వైద్య బృందం అందుబాటులోకి ఆధునిక లేబర్ రూమ్



చంద్రగిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: చంద్రగిరి (ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి) కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అనుభవజ్ఞులైన వైద్య బృందం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ డిసిహెచ్‌ఎస్ డాక్టర్ ప్రభావతి అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన "స్టాండైజేషన్ ఆఫ్ డెలివరీ రూమ్" (లేబర్ రూమ్) ను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎంఎల్‌ఏ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో డెలివరీ రూమ్‌లో కాన్పుకు అవసరమైన దాదాపు 53 పరికరాలు సమకూర్చుతూ లేబర్ రూమ్‌ను సిద్ధం చేయడం జరిగిందన్నారు. కాన్పుకు అవసరమైన టేబుల్, పుట్టిన బిడ్డకు అవసరమైన నెబులైజర్, ఇంక్యూబేటర్, ఆక్సిజన్, పల్స్ ఆక్సీమీటర్లు, వంటి అనేక వైద్య పరికరాలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఆర్థోపెడిక్, గైనికాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్, జనరల్ మెడిసిన్, డెంటల్, అనస్తీషియన్, ఈఎన్‌టి, ఫిజియోథెరపిస్ట్ వున్నారనీ, జనరల్ సర్జన్, ప్రీడియాట్రిక్స్, మరో గైనకాలజిస్ట్ త్వరలోనే వస్తారన్నారు. ఈ క్రమంలో ఆసుపత్రిలోని కార్మికుల కుధింపు, వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం, సిబ్బంది కొరత వంటి అంశాలను ఆమె దృష్టికి తీసుకురాగా, త్వరలోనే ముగ్గురు వైద్య బృందం రానున్నట్లు వివరించారు. అదేవిధంగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఆరోగ్య శ్రీ పథకం అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది వైద్య సేవలు అందుకుని స్వస్థత పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ సభ్యులు బోడ్రెడ్డిగారి అచ్యుత విజయ్‌కుమార్ రెడ్డి, విరూపాక్షి మమత శంకర్ రెడ్డి, రెడ్డెప్ప, ఆర్థోపెడిక్ హరిప్రసాద్, ఈఎన్‌టి డాక్టర్ ఠాగూర్, జనరల్ మెడిసిన్ డాక్టర్ స్పందన, ఐ స్పెషలిస్ట్ డాక్టర్ కీర్తి, అనస్థియా, డాక్టర్ హిమబింధు, గైనిక్ డాక్టర్ తనూజ, ఫిజియోథెరపీ డాక్టర్ సోమశేఖర్, హెడ్ నర్స్ కళావతి, జయ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

బాలాయపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: నిడిగల్లు - గూడూరు రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. తిరుపతి నుంచి గూడూరు వైపు వెళుతున్న రైలు ఢీకొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాళిగానూరులో ఎద్దుల పండగ



శాంతిపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : మండలంలోని కాళిగానూరులో బుధవారం ఎద్దుల పండగను ఘనంగా నిర్వహించారు. అయితే పశువుల ప్రదర్శనకు రాళ్లబూదు గూరు పోలీసులు అనుమతించలేదు. చివరకు రాజకీయ నేతలు రంగప్రవేశం చేసి పండగ నిర్వహించారు. ఎద్దులను పట్టుకునేందుకు యువత ఉత్సాహం చూపారు. చిన్నచిన్న సంఘటనలతో పండగ ముగియడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## చెట్టును ఢీకొన్న కారు...ఇద్దరికి తీవ్రగాయాలు

రామకుప్పం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : రామకుప్పం - రాజుపేటరోడ్ మార్గమధ్యంలో ఓ చెట్టును కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. కృష్ణరాజపురంకు చెందిన గోవిందప్ప, నరేష్‌లు సొంత పని నిమిత్తం కర్ణాటకకు వెళ్లి తిరిగి వస్తుండగా చెట్టును ఢీకొన్నారు. దీంతో నరేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. గోవిందప్పకు సైతం గాయాలు కావడంతో స్థానికులు 108లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## క్రీడాపోటీల్లో దివ్యాంగ ఉద్యోగుల ప్రతిభ

తిరుపతి,ఫిబ్రవరి 8ప్రభాతవార్త: టిటిడి ఉద్యోగుల క్రీడాపోటీల్లో భాగంగా బుధవారం ఉదయం పలువురు దివ్యాంగ ఉద్యోగులు ప్రతిభ కనబరిచారు. దివ్యాంగ మహిళ ఉద్యోగుల చదరంగం పోటీల్లో బి.అరుణకుమారి విజేతగా నిలవగా, కె.విజయలక్ష్మి రన్నరప్‌గా నిలిచారు. పాక్షిక అందుల చెస్‌పోటీల్లో సి.రెడ్డప్పరెడ్డి విజేతగా నిలవగా, డి.త్యాగరాజు రన్నరప్‌గా నిలిచారు. దివ్యాంగుల చెస్ పోటీల్లో కె.రవికుమార్ విజేతగా నిలవగా, ఎంఎవి సత్యం రన్నరప్‌గా నిలిచారు. బధిర పురుష క్యారమ్స్‌పోటీల్లో చంద్రశేఖర్ విజేతకాగా, మధుసూదనశర్మ రన్నరప్‌గా నిలిచారు. బధిర పురుషుల క్యారమ్స్ డబుల్స్‌పోటీల్లో చంద్రశేఖర్, శ్రీబాబు విజేతలుకాగా బి.శ్రీకాంత్,డి.శ్రీనివాసులు రన్నర్స్‌గా నిలిచారు 45 సంవత్సరాల లోపు మహిళల పాసింగ్ ది లగేజ్ పోటీల్లో రమాదేవి జట్టు విజయం సాధించగా, ఎం,సునంద జట్టు రన్నరప్‌గా నిలిచింది.

## విమానాశ్రయాలను ప్రైవేట్ పరం చేయకండి :నవీన్‌కుమార్‌రెడ్డి

తిరుపతి,ఫిబ్రవరి 8ప్రభాతవార్త: రాష్ట్రంలోని విమానాశ్రయాలను ప్రైవేట్ పరం చేయవద్దని, తిరుపతిలోని విమానాశ్రయం తిరుపతికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం, చిత్తూరుజిల్లాలో రైతులు పండించే సీజనల్ పంటల ఉత్పత్తులను ఎగుమతులు చేసుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ విమానాశ్రయంగా గుర్తింపుతీసుకువచ్చిందని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విమానాశ్రయాలను ప్రైవేట్ పరం చేస్తున్నట్లు కేంద్రంప్రకటించిన అంశాన్ని ఉపసంహరి ంచుకునేలా ఆంధ్రప్రదేశ్‌లోని వైసిపి,టిడిపి ఎంపిలు పార్లమెంట్‌ను ,రాజ్యసభను స్తంభింపజేయాలన్నారు. లేదంటే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కేంద్రరంగ సంస్థలు వెలవెలబోయేలా అన్నిటినీ అదానీ చేతికిచ్చి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రజల సంపదను తూకంవేసి ప్రైవేటు వ్యక్తులకు అమ్మేస్తున్నారని మండిపడ్డారు.

## పట్టణంలో సైకోవీరంగం-హోంగార్డుకు గాయాలు



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : ప్రజలపై ఓ సైకో వీరంగం చేస్తుండగా అడ్డుకున్న హోంగార్డుపై దాడి చేసి గాయపరచిన సంఘటన బజారువీధిలో చోటుచేసుకుంది.వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని బజారువీధిలో వెళ్తున్న కొందరు మహిళలు, యువకులుపై ఓసైకో దాడ చేస్తుండడంతో స్థానిక బేరివారి మండపం వద్ద విధులు నిర్వహిస్తున్న హోంగార్డు జి.అజయ్ గమనించి అడ్డుకోబోగా గాయపరచాడు. దీంతో హోంగార్డు గాయాలకు గురయ్యారు. దీంతోఈవీధిలో ట్రాఫిక్ స్తంభించింది. గత కొద్దిరోజులుగా కనిపించకుండా పోయిన సైకో చెన్నై రెడ్‌హిల్స్ సమీపంలోని ఓ గ్రామంలో నివాసం ఉంటున్నట్లు వారి బంధువులు తెలిపారు. గత కొద్దిరోజులుగా భాస్కర్ కోసం వెతుకుతున్నామని దీంతో శ్రీకాళహస్తిలో ఉన్నాడని తెలుసుకున్న వారి కుటుంబసభ్యులు ఆతన్ని తాళ్ళతో కట్టివేసి తీసుకెళ్ళారు. గాయపడిన హోంగార్డుకు ప్రాధమిక చికిత్స చేశారు.

## అంతిమ అధికారం ప్రజలకు అందే వరకు పోరాటం

**- జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ యుగంధర్ పొన్నా**

పాలసముద్రం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త: ప్రజలకు అంతిమ అధికారం దక్కే వరకు పోరాటం చేస్తామని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ యుగంధర్ పొన్నా పేర్కొన్నారు. పాలసముద్రంలో ఆయన జనసేక క్లస్టర్ ఇన్‌ఛార్జీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రస్తుత డిప్యూటీ సిఎం నారాయణస్వామిని ఓడించడానికి జనసేన పార్టీ కంకణం కట్టుకొందన్నారు. డిప్యూటీ సిఎం తమ నాయకుడి వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడటం మానివేసి ఆయన వ్యక్తిగత జీవితం గుర్తు తెచ్చుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన అధికారం దక్కించు కొంటుందన్నారు. మండలంలో అర్హులకు పెన్షన్లు మంజూరు చేయాలని అనర్హులకు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు లతీష్, నవీన్, ఆకాష్, రేణు, లోకేష్, తులసీ, రుద్ర, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ద్రోహి జగన్



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : బడుగు బలహీనవర్గాల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అని పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు సూచనలతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎంఎస్‌రాజు, ఎస్‌టి సెల్ మరియు బిసి సెల్ అధ్యక్షులు పిలుపుమేరకు నియోజవకర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఎస్సీ, ఎస్టీ బిసి రాష్ట్ర మరియు పార్లమెంటు మరియు నియోజకవర్గం నాయకులు తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెదేపా హయాంలో చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాలకోసం 4923మందికి విదేశాల్లో చదువుకునేందుకు పదిలక్షలు నుంచి రూ.15లక్షల చొప్పున రూ.364కోట్లు ఆర్థికసాయాన్ని అందించారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్‌పాదయాత్రలో విదేశీ విద్యదీవెన అనే పథకంలో రూ.20లక్షలు చొప్పున ఇస్తామని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను కూడా మోసం చేస్తున్నారన్నారు. నేటి ప్రభుత్వంలో కేవలం 213మందికి మాత్రమే విదేశీ విద్యను అందించినటువంటి ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్పొరేషన్లు కేవలం కుర్చీలకే పరిమితం అయ్యా యన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గాదిపాకులు గోపి, పార్లమెంటు అధ్యక్షులు ఎస్సీసెల్ శ్రీపతిబాబు, ప్లామెంటు ఎస్టీసెల్ అధ్యక్షుడు ఎం.సుబ్బయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్య నిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరుసుబ్రమణ్యం(బుజ్జి), నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు చుక్కలరమేష్, మరియు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలి : ఎమ్మెల్సీ



కుప్పం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : సిఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని చిత్తూరు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక అంబికా కళ్యాణ మండపంలో కుప్పం, గుడుపల్లె మండలాల గృహ సారథులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వంకే దక్కుతుం దన్నారు. ప్రతి కుటుంబం ఏదో ఓ పథకంలో లబ్ధి పొందుతోందన్నారు. గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు కూడా ఈవిషయాన్ని నేరుగా తనతో ప్రస్తావిస్తున్నారన్నారు. అర్హులైన పేదలకు తప్పక పథకాల్లో లబ్ధి కలిగించడం జరుగుతుందన్నారు. అలాగే ఈనెల 11నుంచి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందిన ప్రతి ఇంటికి స్టిక్కర్లు అతికించాలని సూచించారు. కార్యక్రమంలో పరిశీలకులు రెడ్డెప్ప, మండల కన్వీనర్లు హెచ్‌ఎం మురుగేష్, రామకృష్ణ, ఎంపిపిలు అశ్విని మురుగేష్, వరలక్ష్మి, జడ్పీటిసిలు ఎడిఎస్ శరవణ, కృష్ణమూర్తి, రాష్ట్ర వన్నియ కులక్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, రిటైర్ట్ ఐజి ఎంకె సింగ్, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మోజిగౌడు, మాజీ ఛైర్మన్ పత్రాల మునిరత్నం, సలహాదారు ఆర్.శ్రీనివాసులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మీ చేతుల మీదుగానే శివరాత్రి నిర్వహించండి



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవ వేడుకలను మీ చేతుల మీదుగానే నిర్వహించాలని బుధవారం ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు అధికారులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిని ఆహ్వానించారు. ఉదయం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యుని కలిసి ఆహ్వాన పత్రికలను అందించారు.ఈ సందర్భంగా ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి వివరించారు. ఇంకా ఏమైనా చేపట్టాలంటే చేపడతామని ఎంఎల్ఏకు వివరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి దిశ దెశ నిర్దేశం చేస్తూ శివయ్య పండగ అంటే ఒక్క దేవాలయానికి అక్కడ పని చేసే ఉద్యోగులు,ధర్మకర్తల మండలి పాలకులకే పరిమితం కాదని సూచించారు. ఈ సంబరాలను ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో నిర్వహించాలని ధర్మకర్తల మండలికి సూచించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా పని చేద్దాం శివరాత్రి పర్వదినాన వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనం, సత్వర దర్శనం భాగ్యం కల్గిస్తామని సూచించారు. ఏ ఒక్కరు కూడా అసంతృప్తి చెందకుండా దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎంఎల్ఏను దుశ్శాలువతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమాల్లో చైర్మెన్‌తో పాటు ఆలయ ఎఇఒ సతీష్‌మాలిక్, ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున స్వామి, కొండూరు సునీత, లక్ష్మీ, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, పాలమంగళం నీల, శ్రీదేవి, దేవస్థానం సిబ్బంది రాజశేఖర్, వెంకటస్వామి, వైకాపా నాయకులుకొండూరు నరసింహారాజు(నంద), పిఎం చంద్ర, భాస్కర్ ముదిరాజ్, బాలాగౌడ్, సునీల్,తేజ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మెన్ చొరవతో తెరచుకున్న ఆక్రమణ తాళాలు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు, సంబంధిత శాఖల తీరు రోజు రోజుకు తీసికట్టుగా మారింది.శ్రీకాళహస్తీశ్వరాలయం చుట్టుపక్కల సుమారు 3.5 ఎకరాల భూములను సేకరించుటకు నిర్ణయించి సుమారు 64 మంది ఇళ్ళ యజమానులను తొలగించారు. వారికి ప్రత్యామ్నాయంగా దేవస్థానం సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పించారు.అయితే ఇక్కడ నిర్మించిన దుకాణాల్లో ఏళ్ళ తరబడి 18 గదులు ఆక్రమణలకు గురయ్యాయి. ఏళ్ళ తరబడి ఇక్కడ దుకాణాలకు తాళాలు తగిలించి ఉండటాన్ని గుర్తించిన ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆరా తీసారు. పలుమార్లు అధికారులను ఆరా తీసారు.కానీ సరైన సమాదానం సమాచారం రాలేదు. దాంతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపి బుధవారం తాళాల్లో ఉన్న రహస్యమేమిటో చూద్దామని తెరిపించారు. గదులు తెరచుకుంటే తప్ప అక్కడి రహస్యం బయట పడలేదు.అందులో కొందరు దుకాణం దారులు గోదాములుగా మలచుకొని తమ సరకులను దాచి ఉంచుకున్నారు.అయితే ఇక్కడ గదులకు తాళాలు తగిలించి ఉన్నా సంబంధిత దేవస్థానం అధికారులు స్పందించలేదు. రెండేళ్ళుకు పైగా ఇదే పరిస్థితి చోటు చేసుకుంది. అయితే వ్యాపారస్తులకు దేవస్థానంసిబ్బంది లావాదేవిలేమిటో? ఎవ్వరికి తెలియలేదు. దేవస్థానంకు లీజు సొమ్ములు కూడా చెల్లించలేదు.

**SRIKALAHASTI MUNICIPALITY**

**'e' PROCUREMENT- Tender NOTICE**

Commissioner, Srikalahasti Municipality has invited Tender for the **23 works Rs.44.18 Lakhs** vide Tender Notice NIT No.67 & 76 to 97/2022-23 dated:08-02-2023

The Commissioner is empowered either cancellation/posterpone/modification of the Tenders.

Further details can be seen at Office Notice Board and 'e'procurement Market place @ http://tender.apeprocurement.gov.in

Sd/- **B.Balaji Naik**, Commissioner,
Srikalahasti Municipality

# వ్యవసాయాధారిత సేవలు అందించేందుకే రైతుభరోసా కేంద్రాలు

## అగ్రి అడ్వయిజరి బోర్డు చైర్మన్


రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిటిసి కోటి నరేష్, అగ్రి అడ్వయిజరి బోర్డు చైర్మన్ రమణారెడ్డి

**బత్తలపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** గ్రామాలలో వ్యవసాయాధారిత సేవలను రైతులకు ఎప్పటికప్పుడు అందించేందుకు ఉపయోగపడేలా రైతు భరోసా కేంద్రాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని అగ్రి అడ్వయిజరి బోర్డు చైర్మన్ రమణారెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన సంక్షేమం అందించే దిశగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. గ్రామాలలోని రైతులకు అందుబాటులో రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అందులో రైతులకు అవసరమయ్యే సూచనలు, సలహాలు అందించేందుకు వ్యవసాయ సిబ్బందిని నియమించారన్నారు. రైతుపండించిన పంటలను కొనుగోలుచేసి, రైతులకు గిట్టుబాటుధర కల్పిస్తున్నారన్నారు. ఆర్బీకేకేంద్రాలలో సేవలు పొందేందకు 155251అనే టోల్‌ఫ్రి నెంబరును అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఈకార్యక్రమంలో ఏడిఏక్రిష్ణయ్య, ఏఓఓబిరెడ్డి, మండలఇంజనీర్ రమణయ్య, ఎంపిటిసి సభ్యులు కోటి నరేష్, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, కమతం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి గుంతలోకి దూసుకుపోయిన ఐచర్‌వాహనం

**బత్తలపల్లి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ఆర్డీటి ఆసుపత్రి సమీపంలో బుధవారం తెల్లవారుజామున అదుపుతపిన ఐచర్ వాహనం రోడ్డుపక్కన వున్న గుంతలోకి దూసుకుపోయింది. అయితే ఎవ్వరూ గాయపడక పోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తమిళనాడు నుండి గుత్తికి టెంకాయలను తీసుకువెళుతున్న ఐచర్‌వాహనం బత్తలపల్లికి చేరుకోగానే డ్రైవర్ అనిల్ నిద్రమత్తులో తూలినాడు. దీంతో ఐచర్ వాహనం అదుపుతప్పి డివైడర్‌లను డీకొని కుడివైపున వున్న గుంతలోకి దూసుకుపోయింది. ఈ సమయంలో ఎదురుగా ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది. ఐచర్ వాహనంలో డ్రైవర్ తప్పా ఎవ్వరూ లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# చిన్నముష్టూరులో గడప గడపకు మన ప్రభుత్వం


లబ్దిదారులకు బ్రోచర్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఉదయం ఆయన గ్రామానికి చేరుకోగా గ్రామ సర్పంచ్ రామాంజినేయులు, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ బోయ సుంకన్న, పెన్నహోబిళం దేవస్థానం ధర్మకర్తల మండలి డైరెక్టర్ ఈడిగ బాబు, మాజీ ఎంపీటీసీలు లాలుస్వామి, సువర్ణమ్మ తదితరులు ఘన స్వాగతం పలికి గజ మాలతో సన్మానించారు. గడిచిన మూడున్నరేళ్లలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యం.నరసింహులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ బోయ సుశీలమ్మ, మోపిడి సర్పంచ్ సిద్దప్ప, వైసీపీ నాయకులు సి.ఓబు లేసు, మూలగిరిపల్లి ఓబన్న, చేజాల ప్రభాకర్, హావళిగి భరత్‌రెడ్డి, వడ్డే ఆంజినేయులు, క్రిష్ణమూర్తి, పెద్దముష్టూరు వెంకటేషులు పాల్గొన్నారు.

# పప్పుశెనగ కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## - వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు సంఘం ధర్నా


ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా పప్పుశెనగ కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. రైతులు పంటకు గిట్టుబాటు ధరలేక పంటను పట్టణంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రాసులుగా పోసుకోగా అక్కడికి చేరుకున్న రైతు సంఘం నాయకులు అక్కడే బైటాయించి రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్, నాయకులు మురళి, వీరాంజినేయులు, సిద్దప్ప తదితరులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లక్ష ఎకరాలకు పైగా రైతులు పప్పుశెనగ పంటను సాగు చేశారని అయితే బహిరంగ మార్కెట్‌లో ప్రస్తుతం పంట క్వింటాల్ ధర 4,400 రూపాయల నుండి 4,600 రూపాయలకు మాత్రమే ఉందన్నారు. ప్రభుత్వం రైతులకు రాయితీతో విత్తనం ఇస్తున్నామని గొప్పలు చెప్పి 6,600 రూపాయలతో కొనగోలు చేసి రైతులకు 5.100 రూపాయలకు ఇచ్చిందన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ధర పడిపోయిన దృష్ట్యా ప్రభుత్వం రైతుల నుండి 6,500 రూపాయలకు క్వింటాళ్ చొప్పున కొనగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆలస్యం చేయకుండా జిల్లా వ్యాప్తంగా కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# డిప్యూటి తహశీల్దార్ హాజివలి మృతి


గుత్తి డిప్యూటి తహశీల్దార్ హాజివలి(ఫైల్‌ఫోటో)

**గుత్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండలం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న హాజివలి (54) బుధవారం మృతి చెందారు. గత కొంతకాలంగా మూత్రపిండాలు, షుగర్‌వ్యాధితో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన అనంతపురంలోని తన స్వగృహంలో మృతి చెందారు. ఆయన మృతి పట్ల తహశీల్దార్ మహబూబ్‌బాష, డిప్యూటి తహశీల్దార్ లత, సిఎస్‌డిటి కంబక్క, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, రెవెన్యూ సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తమ సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథ్‌రెడ్డి, వైకాపా నేత రామసుబ్బారెడ్డిలు జిల్లా కేంద్రంలో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి రెవెన్యూశాఖకు తీరనిలోటని వారు పేర్కొన్నారు.

# గుత్తికోట అభివృద్ధికి రూ.30 కోట్ల ప్రతిపాదనలు


గుత్తికోట కమిటీ అధ్యక్షులు విజయభాస్కర్ (ఫైల్‌ఫోటో)

**గుత్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** చారిత్రక నేపథ్యం కలిగి, క్రీస్తుపూర్వం నుండి కోటగా విరాజిల్లుతున్న శత్రుదుర్భేద్యమైన కోట అభివృద్ధికి పురావస్తు శాఖ రీజనల్ డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి 30 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు పంపినట్లు గుత్తికోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్‌చౌదరి తెలిపారు. ఈ మేరకు గుత్తి కోట చివరి ఖిల్లా వరకు రోప్‌వే ఏర్పాటు, రెస్టారెంట్‌లు, పార్కులు, లైటింగ్, సౌండ్‌షోలు, చిల్డ్రన్స్‌పార్కు, కోట పైవరకు రహదారి పనుల కొరకు ప్రతిపాదను పంపినట్లు ఆయన వివరించారు. రెండు జాతీయ ప్రధాన రహదారులు, రైల్వేస్టేషన్ నడుమ వున్న గుత్తికోటను పర్యాటకపరంగా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో ప్రతిపాదనలు ఫైళ్లకే పరిమితమయ్యాయని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి కోటను అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.

# పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేసిన జగన్ రెడ్డి

## - తేదేపా నాయకులు


అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న తేదేపా శ్రేణులు

**పెనుకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** వైసీపీ మూడున్నరేళ్ల పాలనలో పేద విద్యార్థులకు విదేశీ విద్య దూరం చేయడాన్ని నిరసిస్తూ పెనుకొండ మండల తెలుగు దేశం పార్టీ శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి, నిరసన తెలిపారు. అనంతరం మండల తహశీల్దారు స్వర్ణలత వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంపన్న వర్గాలతో సమానంగా బడుగుబలహీన వర్గాలకు విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం విదేశీ విద్యను అమలు చేసినదన్నారు. ఐదేళ్లలో బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 4923 మందికి విదేశాల్లో చదువుకునేందుకు రూ.10 లక్షల చొప్పున రూ.364 కోట్లు ఆర్థిక సహాయం అందించిన ఘనత తెలుగు దేశం పార్టీకి దక్కుతుందన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం సందర్భంగా రూ.20 లక్షలతో విదేశీ విద్య అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. గత ప్రభుత్వం వేల మందికి విద్యార్థులకు పథకం అమలు చేసి వందల కోట్లుఖర్చు పెట్టినా ఎలాంటి ప్రచారం చేసుకోలేదని, నేడు 213 మందికి రూ.19 కోట్లు ఖర్చు చేస్తే దానికి 20 కోట్లతో ప్రకటన ఇవ్వడం సిగ్గు చేటన్నారు. జగన్‌రెడ్డి అంబేద్కర్ పేరును తీసివేసి నిస్సిగ్గుగా తన పేరు పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అశ్వర్థప్ప, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి హుజూర్, జిల్లా ఆఫీసు సెక్రెటరీ సాయి ప్రసాద్, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి జావిద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయ గాయత్రి, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షులు ఆంద్రూస్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్దన్న, నరసింహులు, సయ్యద్, గోనిపేట వెంకటేష్, బోయ అనిల్‌కుమార్, ధోని లక్ష్మినారాయణ, హర్షద్ అలీ, బిసి సెల్ మున్సిపాలిటీ అధ్యక్షులు శంకర్, ఉపాధ్యక్షులు శ్రీహరి, వి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్, కార్యదర్శి ప్రసాద్‌బాబు, గొల్లనాగరాజు, కొండాపురం శరత్‌కుమార్, తోటగెరిగోపి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలను పెంచాలి

## - ఎంపిడిఓ శ్రీనివాసరావు - టార్గెట్లు ఇవ్వడం దానిని అమలు చేయకపోవడంపై ఆగ్రహం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

**అగళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు చేసే కూలీల సంఖ్యను పెంచాలని ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఏపిఓ శివన్న అన్నారు. టార్గెట్లను మాత్రం ప్రతివారం ఎక్కువ ఇవ్వడం, వారం తర్వాత చూస్తే వారు ఇచ్చిన టార్గెట్లలో సగం పనులు చేయించడం భావ్యం కాదని ఎంపిడిఓ, ఏపిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూలీల సంఖ్యను ఎక్కువ పెడతామని చెప్పడం, తీరా చూస్తే ఆ టార్గెట్‌ను పూర్తి చేయకపోవడంతో ఎంపిడిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ టార్గెట్లను పూర్తి చేయకపోతే మార్చి తర్వాత ఉద్యోగాలకు భద్రత ఉండదని, ఉద్యోగాలు ఊడుతాయని ఎంపిడిఓ, ఏపిఓ ఈఓ శ్రీధర్ అన్నారు. అనంతరం కార్మికుల భీమా గురించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్ తప్పనిసరిగా 110 రూపాయల ప్రీమియంను కూలీలతో కట్టించాలన్నారు. దీనికి ఐదు సంవత్సరాల వ్యాలిడిటీ ఉంటుందని, ప్రమాదాలు జరిగితే భీమా డబ్బులు వస్తాయని లక్ష నుంచి రెండు లక్షల వరకు అంగవైకల్యం, ప్రమాద వశాత్తు మృతిచెందితే కుటుంబానికి వర్తిస్తుందన్నారు. ఆడ పిల్లలకు 20వేలు, రెండు కాన్పులకు 20వేలు ప్రకారం డబ్బులు వర్తిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ల గ్రామాల్లో కూలీలకు అవగాహన కల్పించి 10 రోజుల్లో వారితో ఛలానా కట్టించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రైతులు పండించిన చిరు ధాన్యాలను కొనుగోలు చేస్తాం

## - పౌర సరఫరాల శాఖ డిఎం అశ్వర్థనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**అగళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** రైతులు పండించిన చిరుధాన్యాలను కొనుగోలు చేస్తామని మంచి ధరకు వాటిని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తామని పౌర సరఫరాల శాఖ డిఎం అశ్వర్థనారాయణ అన్నారు. ఇరిగేపల్లి రైతు భరోసా కేంద్రంలో ఈ విషయమై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యంగా రాగులు, జొన్నలను కొనుగోలు చేస్తామన్నారు. ఆయా రైతు భరోసా కేంద్రాల ద్వారా వీటిని సరసమైన ధరలకు తీసుకుంటామని తెలిపారు. రాగులను 3,578 క్వింటాళ్ల ప్రకారం జొన్నలు హైబ్రిడ్ రకం క్వింటాలు 2970 రూపాయలకు మరో రకం క్వింటాలు 2990 రూపాయలకు కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులపొలాల వద్దకు వెళ్లి పంటలను కొనుగోలు చేస్తామన్నారు. తహశీల్దారు జీలాని, మండల ఉపాధ్యక్షురాలు గాయత్రి హేమంత్, ఏఓ శేఖర్ నాయక్, ఏఈఓలు, విఆర్‌ఓలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన హోండాషోరూం ప్రారంభం


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పట్టణంలోని చిత్రావతి ఒడ్డున గల అరుణ ప్రకాష్‌రెడ్డి భవనంలో చిరుహాసిని హోండా షోరూంను బుధవారం ప్రారంభించారు. అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామ పంచాయతీ సర్పంచు బోనగిరి శోభవరప్రసాద్‌రెడ్డి దంపతులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం మండలంలోని ప్రజలకు సరసరమైన ధరలకు హోండా కంపెనీ ద్విచక్రవాహనాలు అందించాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో హోండా షోరూంను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాలగుండ్ల మల్లికార్జున, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ప్రసన్నాయనపల్లి మహేందర్‌రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనర్సప్ప, ఉపసర్పంచు రాజారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సర్పంచు అశ్వర్థరెడ్డి, వెంకటశివారెడ్డి, హరినాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, సర్పంచు నర్సిరెడ్డి, ఎంపిటిసిలు ఓబుళరెడ్డి, విజయసింహారెడ్డి, నరసింహారెడ్డి (సమర), బయపరెడ్డి, ప్రజాప్రతినిధులు, అభిమానులు, బంధువులు, స్నేహితులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ ఉపకార వేతనాల పరీక్ష కీ విడుదల

**కొత్తచెరువు, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త :** ఈ నెల 5వ తేదీన నిర్వహించిన జాతీయ ఉపకార వేతనాల పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కీని బుధవారం విడుదలచేసినట్లు ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేది సాయంత్రం 05:00 గంటలలోపు సదరు కీకి సంబంధించి ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరించడం జరుగుతుందని, సరైన ఆధారాలు ఉన్న అభ్యంతరాలను మాత్రమే స్వీకరించడం జరుగుతుందన్నారు.

# డిఇ హేమచంద్రపై చర్యలు తీసుకోవాలి


ఎంఇ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

**గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త :** మున్సిపల్ కార్యాలయంలో డిఇగా పనిచేస్తున్న హేమచంద్రపై చర్యలు తీసుకోవాలని సిపిఐఎం ఎల్‌న్యూడెమొక్రసి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఎంఇ విశ్వనాథ్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ సెక్షన్‌లో డిఇగా పనిచేస్తున్న హేమచంద్ర మహిళా ఉద్యోగులు, సచివాలయం వార్డు మహిళా ఉద్యోగినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిన్నాడన్నారు. మహిళలను ఏకవచనంతో సంబోధిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. డిఇ వికృత చేష్టలతో మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో ఆయన పనిచేసిన కళ్యాణదుర్గంలో కూడా ఇలాగే వ్యవహరించాడన్నారు. డిఇని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో పిఒడబ్ల్యు నియోజకవర్గం కార్యదర్శి ఆశాబీ, ఐఎఫ్‌టియు నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములు, చిన్నా, నాయకులు గోపాల్, జిలాన్, రఘునాథరెడ్డి, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ముందు ధర్నా



సచివాలయం ముందు నిరసన చేపట్టిన దృశ్యం

**పెనుకొండ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పెనుకొండ నగర పంచాయితీ వెంటరెడ్డి పల్లి సచివాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం వ్యక్తిగత అర్జీలతో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాగుదారులందరికీ అసైన్‌మెంట్ చేసి భూ పంపిణీ చేయాలన్నారు. ఇస్లాపురం గ్రామానికి చెందిన దళితులు, వెనకబడిన వర్గాలకు చెందిన భూమిలేని 120 నిరుపేద కుటుంబాలు గొందిపల్లి రెవెన్యూ గ్రామంలోని చెందిన దళితులు, వెనకబడిన వర్గాలకు చెందిన భూమిలేని 120 నిరుపేద కుటుంబాలు గొందిపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 164లో 300 ఎకరాలు సాగు చేసుకుంటున్నా రన్నారు. ప్రతి ఒక్క అర్జీని ఆన్‌లైన్ చేసి స్పందన రసీదు ఇవ్వాలని సచివాలయం కార్యదర్శిని డిమాండ్ చేశారు. స్పందించిన సచివాలయం కార్యదర్శి సంబంధిత సచివాలయ అధికారికి పంపించి అందుకు సంబంధించిన రెవెన్యూ అధికారులతో విచారణకు ఆదేశించి ఈలోపు ప్రతి ఒక్క అర్జీదారునికి స్పందన రసీదులు 2 రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు జయంతి, రామాంజినమ్మ, సాగుదారులు రాజు, బైలాంజినేయులు, అంజి, రాజశేఖర్, నాగరాజు, సురేష్, రత్నమ్మ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం


బహిరంగ వేలం వేస్తున్న దృశ్యం

**రామగిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను పుట్ట పర్తి ఎస్పీ రాహుల్ దేవ్‌సింగ్, సెబ్ ఎడిఏఎల్ ఎస్‌పి కెవి.రామకృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు, ధర్మవరం ఇన్‌చార్జ్ డిఎస్పీ జి.హుస్సేన్ పీరా సూచనల మేరకు ఎన్‌రోల్‌మెంట్ సూపరింటెండెంట్ ఎస్.రవికుమార్ ఆధ్వర్యంలో రామగిరి పోలీస్‌స్టేషన్‌లో బహిరంగ వేలం వేశారు. మొత్తం 52 ద్విచక్ర వాహనములు వేలం వేయబడ్డాయి. ఇందులో హిందూపురం మోటార్ వెహికల్‌ఇన్స్‌పెక్టర్ నిర్ణయించిన మొత్తం ధర 4,97,000 రూపాయలకుగాను, 5,75000 రూపాయలు, జిఎస్‌టి 1,03,500 రూపాయలు మొత్తం కలిపి 6,78,000 రూపాయలు రాబడిందని తెలియజేశారు. ఈ వేలము వేయడములో సి.కె.పల్లి సెబ్ స్టేషన్ సిఐ, సికె.పల్లి సెబ్ స్టేషన్ ఎస్ఐ, వారి సిబ్బంది రామగిరి ఎస్ఐ పి.జనార్ధన్‌నాయుడు వారిసిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా గొల్ల కిష్టప్ప


బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్ల కిష్టప్ప

**రామగిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ సత్యసాయి జిల్లా కార్వయర్గ సభ్యులుగా గొల్ల కిష్టప్పను ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షులు వజ్రభాస్కర్‌రెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లాకార్యవర్గ సమావేశంలో ఎంపిక చేశారు. కిష్టప్ప గత కొన్ని సంవత్సరాల నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నందువల్ల ఆయన్ని జిల్లా కమిటీలోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎఇన్నకైన కిష్టప్ప మాట్లాడుతూ.. పార్టీ నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ పటిష్టకు కృషి చేసి, వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నపి చేసి పార్టీని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. నా ఎన్నికకు సహకరించినటువంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిను కలిసిన విడపనకల్లు ఎంపీపీ

## -మండలాభివృద్ధికి సహకరించాలని వినతి


ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి దంపతులను సన్మానించిన విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి దంపతులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 8 ప్రభాత వార్త :** ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డిను విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ దంపతులను కలిసి ఘనంగా సత్కరించారు. విడపనకల్లు మండలం అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి అవసరమైన తోడ్పాటునందించాలని కోరారు. కాగా కరణం పుష్పావతి ఇటీవల విడపనకల్లు మండల ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆ మండలానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చూసిన వైసిపి ప్రభుత్వం


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం


అంబేద్కర్ విగ్రహం నిరసన తెలుపుతున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** వైసిపి మూడున్నరేళ్ల పాలనలో పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేయడాన్ని నిరసిస్తూ గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి ఆదేశాల మేరకు గోరంట్ల మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనతో పాటు డిప్యూటి తహశీల్దార్ రెడ్డిశేఖర్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. అదేవిధంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ సంపన్న వర్గాలతో సమానంగా బడుగు, బలహీనవర్గాల వారందరికి కూడా విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం విదేశీ విద్యను అమలు చేసిందన్నారు. అయితే ఐదేళ్లలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల వారికి 4923 మందికి విదేశాల్లో చదువుకునేందుకు 10 లక్షల చొప్పున 364 కోట్ల ఆర్థిక సహాయం అందించారని, అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో సందర్భంగా 20 లక్షలతో విదేశీ విద్య అందిస్తామని హామి ఇచ్చి మేనిఫెస్టోలో కూడా పేర్కొన్నారని, గత ప్రభుత్వం వేల మంది విద్యార్థులకు పథకం అమలు చేసి వందల కోట్లు ఖర్చు పెట్టినా ఎలాంటి ప్రచారం చేసుకోలేదన్నారు. కానీ నేడు 213 మందికి 19 కోట్లు ఖర్చు చేస్తే దానికి 20 కోట్లతో ప్రకటనలిచ్చారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అంబేద్కర్ పేరును కూడా తీసివేసి నిస్సిగ్గుగా తన పేరు పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, మాజీ ఉపసర్పంచు సుబ్బరాయుడు, శ్రీనివాసులు, రవినాయక్, ఉమర్‌ఖాన్, అమానుల్లా, చాకల రామచంద్ర, నరేం ద్రరాయల్, సోమశేఖర్, గాది మల్లికార్జున, శ్రీనివాసులు, నరేష్‌యాదవ్, కార్తీక్, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్య హత్య కేసులో భర్త అరెస్ట్

**గుత్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** డబ్బు కోసం భార్యను వేధింపులకు గురిచేసి ఆపై గొంతునులిపి హత్య చేసిన కేసులో నిందితుడైన భర్త ఖాజాను అరెస్ట్ చేసినట్లు సిఐ వెంకటరామిరెడ్డి తెలిపారు. భార్య జుబేదాను లక్ష రూపాయలు తేవాలని వేధించాడని అయితే వ్యసనపరుడైన భర్తకు డబ్బు ఇవ్వలేదన్న అక్కసుతో అతను ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడన్నారు. నిందితున్ని కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్‌కు ఆదేశించారన్నారు.

# బ్రహ్మోత్సవాల ద్వారా ఆర్టీసికి రూ.4.63 లక్షల ఆదాయం

**గుత్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండలంలోని తొండపాడు శ్రీబొలికొండరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఆర్టీసి ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా 4.63 లక్షల ఆదాయం సమకూరినట్లు గుత్తి ఆర్టీసి డిపో అధికారులు తెలిపారు.

# బెస్ట్ యూనివర్సిటీ కోసం ప్రభుత్వ భూమిని పరిశీలించిన జాయింట్ కలెక్టర్


ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మండలంలోని గౌనివారిపల్లి పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములను సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.సి చేతన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బెస్ట్ ఇన్నోవేషన్ అగ్రికల్చర్ యూనివర్సిటీకి మరింత భూమి అవసరం కావడంతో ప్రభుత్వానికి ప్రభుత్వ భూమి లీజుకు కావాలని కోరగా యూనివర్సిటీ ప్రతిపాదన మేరకు జిల్లా కలెక్టర్ భూమి పరిశీలనకు ఆదేశాలు జారీ చేయడంతో జాయింట్ కలెక్టర్ చేతన్, పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ, తహశీల్దార్ రంగనాయకులు, సర్వేయర్ తాతయ్యలు ప్రభుత్వ భూములను పరిశీలించారు. బెస్ట్ కళాశాల ప్రతినిధులతో ప్రభుత్వ భూమిని నిబంధనల మేరకు లీజుకు ఇవ్వడానికి జాయింట్ కలెక్టర్ చేతన్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పండించిన చిరు ధాన్యాల రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరణ


సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

**అమరావురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర సరఫరా సంస్థ ఆధ్వర్యంలో రైతులు పండించిన చిరు ధాన్యాలను రాగులు, జొన్నలు, రైతు భరోసా కేంద్రాల ద్వారా సేకరించడం జరుగుతుందని పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ నారాయణనాయక్ , వ్యవసాయ శాఖ ఏడి కృష్ణామీనన్ మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ లు తెలిపారు. మండల పరిధిలోని శివరం రైతు భరోసా కేంద్రం నందు రైతులు పండించిన చిరు ధాన్యాలు సేకరణపై మండల కేంద్రంలోని రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ రైతులు పండించిన చిరు ధాన్యాలు బయట అమ్మి దళారులత చేత మోస పోకుండా పౌరసరఫరాల ద్వారానే నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కావునా రైతులు పండించిన చిరుధాన్యాల పంటలను తప్పని సరిగా రైతు భరోసా కేంద్రాల్లో అధికారులతో నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతులుకు కావాల్సిన సంచులు కూడా ప్రభుత్వం సరఫరా చేస్తోందని రైతులు పండించిన పంట ఉన్న చోటకు వెళ్లి సేకరించే కార్యరకమం నిర్వహించడం జరుగుతుందని రైతులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్కరమంలో మండల వ్యవసాయ అధికారి ఏఈవో అమర్‌నాథ్‌రెడ్డి, మండల తహశీల్దార్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే గడపగడపకు

**అగళి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నర్సాంబూది గ్రామంలో గడపగడపకు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాసరావు కన్వీనర్ మహేంద్ర తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ వివరించడానికి ఈ కార్యక్రమం అన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరవుతారని తెలిపారు. కావున మండల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

07ATP08_07ATP08.qxd 08-02-2023 PM 11:13 Page 1



## హనుమంతన పల్లిలో గడపగడకు మన ప్రభుత్వ కార్యక్రమం

అమరాపురం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే

రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి చేయూత అందించినట్లు మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని హనుమంతనపల్లి గ్రామం నందు గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివరించారు. అదే విధంగా రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని మరలా ముఖ్య మంత్రిగా చూడాలన్న లక్ష్యంతో ప్రజలు ఆయనకు ఆశీస్సులు అందించాలని కోరారు. ఇందులో భాగంగా స్థానిక సర్పంచ్ భాగ్యమ్మ, సీనియర్ నాయకులు నరసింహులు, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరీ శంకర్‌రెడ్డి, జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపిపి ఈరన్న,వై స్ ఎంపిపిలు కృష్ణమూర్తి, రంజిత్‌కుమార్ సీనియర్ నాయకులు చిక్కన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో ఇళ్ల లేని నిరుపేదలు, ఇళ్ల కోసం సీసీ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థపై ఎమ్మెల్యేకు వినతి అందజేశారు.

## పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేసిన జగన్‌రెడ్డి

రొద్దం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



తహాశీల్దార్‌కు వినతి అందిస్తున్న టిడిపి శ్రేణులు

పేద విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేసిన జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా బుధవారం రొద్దం మండలంలోని తహాశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం టిడిపి శ్రేణులు నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి ఆదేశాల మేరకు పెనుకొండ నియోజకవర్గం టిడిపి కమిటి అధ్యక్షులు ఈ చిన్నప్పయ్య టిడిపి నాయకులు నిరసనలు తెలియజేసి విదేశీ విద్యను అమలు చేసింది టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంపన్న వర్గాలతో సమానంగా బడుగు, బలహీన వర్గాల వారందరికి కూడా విదేశాల్లో చదువుకునే హక్కు కల్పించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పాలన హాయంలో ఐదేళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారికి 4923 మందికి విదేశాల్లో చదువుకునేందుకు రూ. 10 లక్షలు చొప్పున రూ. 364 కోట్లు ఆర్థిక సహాయం అందించిన ఘనత తెలుగు దేశం పార్టీదేనని పేర్కొన్నారు. అప్పటి ప్రతి పక్ష నేత జగన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం సందర్భంగా రూ. 20 లక్షలతో విదేశీ విద్యా అందిస్తామని హామీ ఇచ్చి, మెనిఫోస్టులో కూడా పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేలాది మంది విద్యార్థులకు పథకం అమలు చేసి వందల కోట్లు ఖర్చు పెట్టినా ఏలాంటి ప్రచారం చేసుకోలేదు కానీ నేడు 213 మందికి రూ. 19 కోట్లు ఖర్చు చేస్తే దానికి రూ. 20 కోట్లతో జగన్‌రెడ్డి ప్రకటనలిచ్చారని విమర్శించారు. అంబేద్కర్ పేరును తీసి వేసి సిగ్గు లేకుండా తన పేరును పెట్టుకున్నారని మండి పడ్డారు. విదేశీ విద్యను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తహాశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రొద్దం మండలం ప్రధాన కార్యదర్శి కెఎన్ మురళీకృష్ణ, రొద్దం కన్వీనర్ నాయుడు, మాజీ కన్వీనర్ అక్బర్, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంజెపి బాయ్స్ స్కూల్లో మెడికల్ క్యాంపు

రొద్దం, పిబ్రవరి 8 ప్రభాతవార్త



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

రొద్దం మండలంలోని రొద్దం టూ ఎంజెపి బాయ్స్ స్కూల్ నందు డాక్టర్ ఎం. జగదీష్ బాబు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైదా ్యధికారులు వైద్య సిబ్బంది ఎంపిహెచ్ ఓ శ్రీనివాసులు, ఆరోగ్య కార్యకర్తలు ప్రభాకర్, రూప, ఎమ్మెల్యే హెచ్‌సి ఐశ్వర్య, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రమణ లాలాగే అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ నాయక్ లు పాల్గొన్నారు. అనంతరం స్ప్రేయింగ్ కార్యక్రమం చేయించారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి

- కళ్యాదుర్గం టిడిపి కీన్వనర్ గొల్ల వెంకటేషులు



కళ్యాదుర్గం టిడిపి కీన్వనర్ గొల్ల వెంకటేషులు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాకేంద్రంలోని ఉపాధ్యాయ భవన్‌లో జీడిపల్లి-బిటిపి-కుందుర్పి కెనాల్ కాలువల భూ నిర్వాహితుల పోరాట కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం సమావేశానికి హాజరైన టీడీపీ కన్వీనర్ గొల్ల వెంకటేషులు మాట్లాడారు. జీడిపల్లి నుంచి బిటిపి-కుందుర్పి కెనాల్‌కాలువలకు భూములు ఇచ్చి 4 ఏళ్ల గడుస్తున్న పట్టించుకోవడం లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి తనయుడు మారుతి చౌదరి 70 కిలోమీటర్లు పాదయాత్ర చేసి రైతులను ఒప్పించి భూములు ఇప్పించారని అన్నారు. కాలువ ద్వారా నీరు వస్తే రైతులు అన్ని విధాలుగా అభివృద్ధి సిహెచ్ అందుతారని దృఢ సంకల్పంతో ముందుకొచ్చారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పనులు తప్పా.. వైసీపీ ప్రభుత్వంలో మంత్రి ఉషాశ్రీ చరణ్ చేసింది ఏమీ లేదన్నారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ మాటలు తప్పా ఏమి చేయడం లేదని విమర్శించారు. నిర్వాసితులకు అండగా ఉంటాయని అన్నారు. జీడిపల్లి -బైరవానితిప్ప- కుందుర్పి కెనాల్ భూ నిర్వాసితులకు మద్దతుగా పోరాటానికి సిద్ధం అన్నారు. దశల వారీగా కార్యచరణ చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన తప్పని సరి

- అనంత శక్తి సొసైటి సిఈఓ లావణ్య

రొద్దం, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :

మండలంలోని కల్లకుంట గ్రామంలో అనంత శక్తి సొసైటి సీఈఓ లావణ్య అధ్యక్షులు క్రిష్టమ్మ ల ఆధ్వర్యంలో చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత శక్తి సొసైటి సీఈఓ లావణ్య, మహాశక్తి నుంచి అశ్వనీ, ఆదిశక్తి సొసైటి సీఈవో దుర్గా శక్తి సొసైటి సీఈఓ కవిత లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గృహ హింస, బాల్య వివాహాలు వంటి వాటిపై నాటక ప్రదర్శన ద్వారా తెలియజేశారు. మహాశక్తి వైఎస్ ప్రెసిడెంట్ రామలక్ష్మమ్మ మాట్లాడారు. సొసైటి , న్యాయ సలహా కమిటి సభ్యులు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీఈఓ లావణ్య

## జంక్షన్ ఏర్పాటుకు భూములను పరిశీలించిన జెసి

నల్లమాడ, ఫిబ్రవరి 08, ప్రభాతవార్త



భూములను పరిశీలిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా మండల పరిధిలోని బాసంవారి పల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న జంక్షన్ (కూడలి) కొరకు సేకరించాల్సి న భూములను శ్రీసత్యసాయిజిల్లా సంయుక్త కలెక్టర్ బుధవారం పరిశీలించారు. 14.72 ఎకరాల్లో జంక్షన్ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందించేందుకు వీలుగా ప్రతిపాదనలు పంపాలని, భూముల్లో పండ్లతోటలు, వ్యవసాయ విద్యుత్ మోటార్లు ఉంటే ఆయా శాఖల నుండి నష్టపరిహారం అందించనాలు తెప్పించుకోవాలని తహశీల్దార్ దేవేంద్రనాయక్‌కు జెసి టి.ఎస్.చేతన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కూలీల హాజరుశాతం పెంచండి - ఎపిడి



సమావేశమైన ఎపిడి

యల్లనూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఉపాధి పనుల్లో భాగంగా కూలీల హాజరుశాతం పెంచాలని ఎపిడి వెంకటరత్నం పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిడి మాట్లాడుతూ జాబ్‌కార్డులు వున్న ప్రతి ఒక్కరు పనులకు వెళ్లేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పంచాయతీలో పనులు కల్పించాలని, చేసిన గుంతల్లో పనులు చేయకుండా కొత్త ప్రదేశాల్లో పనులు కల్పించాలని, టెక్నికల్ అసిస్టెంట్లు పని ప్రదేశాలను సందర్శిస్తూ అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ షబ్బీర్‌బాషా, ఇసి బబులు, టెక్నికల్ అసిస్టెంట్లు జయరాం, శంకర్, ప్రతాప్, శివ, అదిల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పంటను ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయాలి

పుట్లూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా రైతులు పండించిన పప్పుశనగను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని ఏపి రైతు సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ఆర్ఐ క్రిష్టప్పకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం ఉపాధ్యక్షులు విటి రామాంజి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పప్పుశనగ సాగుచేశారని మండూస్ తుఫాన్ వల్ల పంట దెబ్బతినిందని బయట దళారులు క్వింటా 4500 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని క్వింటాకు నాలుగైదు కిలోలు అదనంగా రైతుల నుండి దళారులు దోచుకుంటున్నారన్నారు. కావునా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 5335 రూపాయలకు రైతులు పండించిన పంటను షరతులు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. అలాగే జొన్నలు, దనియాలు, ఉలవలు, అన్ని పంటలను కొనుగోలు చేయాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్దఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటచౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పెద్దయ్య, కార్యదర్శి భాస్కర్, పూలరంగడు, నాగభూషణం పాల్గొన్నారు.

## నేడు ప్రభుత్వ విద్యాసలహాదారుడు, ఎమ్మెల్యే రాక

యల్లనూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం ఉదయం 11 గంటలకు సచివాలయం కన్వీనర్లు మరియు గృహసారథుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విద్య సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి హాజరుకానున్నారు. అలాగే సాయంత్రం 4 గంటలకు వెంకటాంపల్లిలో నిర్వహించనున ్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రామచంద్రారెడ్డి తెలిపారు. కావునా అధికారులు, మండల కన్వీనర్లు, ఎంపిటిసిలు, సర్పంచులు కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

## పిచ్చికుక్క దాడిలో 25 మందికి గాయాలు

- రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర విమ్స్ ఆస్పత్రి భేటీ.....

బాధితుల పరామర్శ

బళ్లారి, ఫిబ్రవరి08, ప్రభాతవార్త

నగరంలోని కౌల్‌బజార్ ప్రాంతంలో వార్డు 29, 30, 33లలో వీధికుక్కల బెడద మితిమీరిపోగా, ఓ పిచ్చికుక్క సైతం ఒకేరోజు పలువురిని కరిచి గాయపరచడంతో సుమారు 25 మందికి పైగా మహిళలు, పిల్లలు విమ్ స ఆస్పత్రిలో చికిత్సకై చేరిన ఘటన జరిగింది. దీంతో వీధికుక్కలు ఎప్పుడు తమపై దాడి చేస్తాయోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే బి.నాగేంద్ర విమ్ స ఆస్పత్రిని బుధవారంనాడు సందర్శించి చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించారు. ఇదే సందర్భంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఒకేరోజు సుమారు 25 నుంచి 30 మంది కుక్క కాట్లతో ఆస్పత్రిలో చికిత్సకై బాధితులు చేరడంతో నగరంలో కుక్కలదాడి ఘటన కలకలం రేపింది. స్థానికులు బెంబేలుపడిపోయారు. విమ్ స డైరెక్టర్ డా.గంగాధర్‌గౌడ, హెచ్‌ఓడీ డా.ప్రభు, ఆర్ఎంవో రవిభీమప్ప తదితర సిబ్బంది రెండు రోజులుగా చికిత్సల చేరిన రోగులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌లు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యేకు వివరించారు. బాధితులు భయాందోళన చెందాల్సిన అవసరంలేదని తెలిపిన ఎమ్మెల్యే నాగేంద్ర, మీకు అండగా ఉంటానని తెలిపారు. కుక్క కాటుకు గురైన వారు 1వ రోజు, 3వ రోజు, 7వ రోజు, 14వ రోజు, 30వ రోజు చొప్పున మొత్తం ఐదుసార్లు వ్యాక్సిన్‌లు వేయడం జరుగుతుందని, డా.టి.గంగాధరగౌడ తెలిపారు. కుక్కకాటుకు గురైన రోగులందరికీ తగు భద్రతలో చికిత్స పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బందిలేదని, ఎవరు కూడా గాబరా పడాల్సిన అవసరంలేదని తెలిపారు. ఎప్పటికప్పుడు అవసరమైతే ప్రత్యేక చికిత్స కల్పిచేందుకు కూడా ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే నాగేంద్ర మీడియా ప్రతినిధులకు తెలిపారు. ప్రస్తుతం ఆస్పత్రిలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయని, ఇంజెక్షన్ల కొరత లేదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా నగరమేయర్ ఎం.రాజేశ్వరి సైతం నగరపాలికె యంత్రాంగంతో కలిసి విమ్ స ఆస్పత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న బాధితుల్ని పరామర్శించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆమె బళ్లారి నగరంలో సుమారు 15 వేల వీధికుక్కల దాకా ఉన్నట్లు నగరపాలికె అధికారులు అంచనా వేసినట్లు, వీటిని నియంత్రించేందుకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స మాత్రమే మహానగరపాలికె నుంచి చేయాల్సి ఉన్నదని, ఇందుకోసం రూ.కోటికి పైగా నిధులను మంజూరు చేసి టెండర్‌లను ఆహ్వానించినట్లు, త్వరలోనే వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స కార్యం నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.వెంకటేష్‌ప్రసాద్, విమ్ స డైరెక్టర్ గంగాదరగౌడ, హెచ్‌ఓడీ ప్రభు, ఆర్ఎంఓ రవిభీమప్ప, మహానగరపాలికె సభ్యులు మించు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మనూరు జగన్నాథ్, నాగులకెరె గోవిందు, కె.హొన్నప్ప, గోవర్ధన్‌రెడ్డి, నాగరాజ్, బెణకల్ బసవరాజగౌడ్, వి.ఎస్.శ్రీనాథ్, చిన్నా, విమ్ స అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీలకు సబ్‌ప్లాన్ నిధులు కేటాయించి దళితులను ఆదుకోవాలి

- డిమాండ్ చేసిన టీడీపీ నాయకులు



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న టీడీపీ నాయకులు

కదిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను మళ్లించి వాటిని ఇతర వాటి కోసం వినియోగించి మాల, మాదిగ, రెల్లీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారంటూ బుధవారం టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు, సత్యసాయి జిల్లా ఎమ్మార్పిఎస్ నాయకులు పలక ఆంజినేయులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా బుధవారం తహశీల్దారు కార్యాలయంలో నిరసన తెలియజేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలోకి వచ్చిన పిమ్మట దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేయడం జరిగిందన్నారు. వాటిని మరల పునరుద్దరించి ఎస్సీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో కల్లిబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దళితులకు విదేశీ విద్యను దూరం చేయడమే కాక, దళిత కార్పొరేషన్ నిధులను తమ స్వార్థానికి వాడుకున్నారని ఆరోపించారు. తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రేమలత, ఎంఎన్ విశ్వనాథ్, ఈవి రమణ, మునికుమార్, చిన్నప్ప, శ్రీనివాసులు, గంగాధర, తిరుపాల్, నరసింహులు, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా సాధనకై ఉద్యమిస్తాం

ఆర్ఎస్‌యు రాష్ట్ర సభ్యులు ప్రశాంత్




మద్దతు తెలుపుతున్న ఆర్ఎస్‌యు నాయకులు

కదిరి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

విభజన హామీలతోపాటు ప్రత్యేక హోదా సాధనకై ఉద్యమించాలని రెవిల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్ఎస్‌యు) రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రశాంత్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా బుధవారం కదిరి పట్టణంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో జిల్లా అధ్యక్షులు చరణ్ అధ్యక్షతన ఆర్ఎస్‌యు మొదటి మహా సభలు నిర్వహజంచారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రశాంత్ మాట్లాడుతూ.. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమాలను అభినందిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఎక్కడ ఏ సమస్యలు వచ్చినా ఆర్ఎస్‌యు ముందుండి పరిష్కారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్ఎస్‌యు నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వృద్ధుడు ఆత్మహత్య

యాడికి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మృతి చెందిన మార్కండేయ

యాడికి గ్రామానికి చెందిన మార్కండేయ (73) అనే వృద్ధుడు బుధవారం ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కాలనీవాసులు తెలిపారు. మార కండేయకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. మార్కండేయ గత రెండు సంవత్సరాల నుండి పెరాలసిస్ కారణంగా ఒక కాలు, ఒక చెయ్యి పనిచేయకపోవడంతో అనేక ఆసుపత్రులకు తిరిగి వైద్యపరీక్షలు చేయించుకున్నా నయం కాకపోవడంతో మదనపడుతూ వుండేవాడని, డాక్టర్లు సూచించిన మేరకు చేతికి వ్యాయామం చేయమని ఇంటిలో చేతికి ఎక్సర్‌సైజ్ కొరకు ఏర్పాటు చేసిన దూలానికి వున్న తాడుతో ఉరి వేసుకుని మృతి చెందినట్లు మార్కండేయ భార్య శ్రీదేవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

## పొలం కంచె ధ్వంసంపై ఫిర్యాదు

యాడికి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



మండలంలోని పుప్పాల గ్రామానికి చెందిన ఆదినారాయణ అనే రైతు పొలంలో తాను వేసుకున్న కంచెను ఇదే గ్రామానికి చెందిన రైతులు ధ్వంసం చేశారని, దాదాపు 5 వేల రూపాయలు నష్టపోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సుధాకర్, రంగయ్య అనే రైతులు ఆదినారాయణ పొలం చుట్టూ వేసుకున్న కంచెను ధ్వంసం చేసినందుకు ఫిర్యాదు అందగా ఆ ఇరువురి రైతులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.

పొలం చుట్టూ కంచెను ధ్వంసం చేసిన దృశ్యం

## విదేశీ విద్యకు రిక్త హస్తం చూపించిన ముఖ్యమంత్రి

- మండిపడ్డ ఎస్సీ సెల్ నాయకులు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



తహాశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న టిడిపి ఎస్సీ సెల్ నాయకులు

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అందని ద్రాక్ష పండులా పేద విద్యార్థులకు విదేశీ విద్యను రిక ్త హస్తం చూపించాడని జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజినేయులు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజు పిలుపు మేరకు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ఆదేశాలతో బుధవారం నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ గంగాద్రి, నాయకులు మోపూరి అంజినప్ప, రంగప్ప, ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పిచ్చిలి నరసింహులు, కార్యదర్శి బావన్న, రామాంజినేయులు, కిష్ట, దారా శీను, ఎస్సీ నరేష్‌లతో కలిసి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో పేద విద్యార్థులకు విదేశీ విద్యను అభ్యసించేందుకు రూ 364.98 కోట్లు కేటాయించి 4928 మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాడన్నారు. జగన్ మూడన్నరేళ్ల పాలనలో కేవలం 213 మందికి రూ 19 కోట్లు కేటాయించి సొంత డబ్బా కొట్టుకుంటున్నాడన్నారు. షరతులు విధించి పథకాల్లో కోత విధించి విదేశీ విద్యను దూరం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని విమర్శించారు. అనంతరం తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రాన్ని అందచేశారు.

## విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చు

- కదిరి మోటారు వాహనాల తనిఖీ అధికారి వరప్రసాద్





విద్యార్థులకు సర్టిఫికేట్‌లు ప్రధానం చేస్తున్న ఎంవిఐ

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త

విద్యార్థిని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిస్తే వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి క్రీడలు ఎంతో మేలు చేస్తాయని కదిరి మోటారు వాహనాల తనిఖీ అధికారి వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంలో ఓడీచెరువు మండల కేంద్రంలోని వశిష్ట పాఠశాలలో బుధవారం ఇటీవల క్రీడల్లో రాణించిన విద్యార్థుల అభినందన సభకు ఎంవిఐ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శ్రీకాకుళంలో జిల్లాలో జరిగిన అండర్-14 పరుగు పందెం విభాగంలో యశోదా అనే విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో పాటు ఆ బాలిక జాతీయ జట్టుకు ఎంపిక అయింది. అలాగే కొనకొండ్లలో జరిగిన క్రికెట్ పోటీల్లో అండర్-14 విభాగంలో అభినయ్ అనే విద్యార్థి విశేష ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు చోటు సంపాదించుకున్నాడు. దీంతో పాటు సైన్స్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో గోరంట్ల మండలంలో జరిగిన కెహెచ్ఓ కబడ్డీ పోటీలలో బాలుర జట్టు బాలికల జట్టు రన్నరప్‌గా నిలిచారు. అలాగే ఐఐటి పోటీ పరీక్షల్లో వశిష్ట పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. విద్యార్థిని, విద్యార్థులు క్రీడలు, విద్యారంగంలో విశిష్టమైన స్థానాలను కైవసం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం వశిష్ట పాఠశాల కరస్పాండెంట్ పిట్టా శివశంకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయసింహారెడ్డిల ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ వరప్రసాద్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీక ధృడత్వానికి మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఎంతో మంది ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్నతస్థాయి ఉద్యోగాలు సంపాదించుకుని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకున్నారన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తమకు సమయం ఉన్నంతలో క్రీడల్లో పాల్గొంటే తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం క్రీడల్లోనూ, ఐఐటి పరీక్షల్లోనూ విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంవిఐ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంలో వ్యాయామ ఉపాధ్యాయుడు రాంబాబును ఎంవిఐ ప్రత్యేకంగా అభినందించారు.

## ఉపాధ్యాయుడి కోపం - విద్యార్థికి గాయాలు

ముదిగుబ్బ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త



గాయపడ్డ విద్యార్థి

ముదిగుబ్బ మండలంలోని నాగలగుబ్బల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన రాజు కుమారుడు కృష్ణకాంత్‌నాయుడు 4వ తరగతి చదువుతున్నాడు. రోజులాగే బుధవారం కూడా పాఠశాలకు వెళ్లాడు. అయితే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థి సక్రమంగా చదువుకోలేదనే నెపంతో మందలించి అంతటితో ఆగకుండా చెంపపై చితకబాదాడు. చిన్నారికి రక్తం కనిపించేవిధంగా గాయాలయ్యాయి. ఈ విషయంపై ఎంఇఒతో పాటు విద్యాధికారులకు ఫిర్యాదు చేస్తామని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు. అయితే సమాచారం తెలుసుకున్న ఉపాధ్యాయుడు వెంటనే పాఠశాలకు సెలవు ప్రకటించి తాళం వేసి వెళ్లిపోయాడు. చదువుకోకపోతే సక్రమమైన మార్గంలో చదివించాలే తప్పా చిన్నపిల్లలను ఈ విధంగా చితకబాదడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## చిరుహాసిని హీరో హోండా షోరూం ప్రారంభం

గోరంట్ల పట్టణంలోని చిత్రావతి ఒడ్డున గల అరుణ ప్రకాష్‌రెడ్డి భవనంలో చిరుహాసిని హోండా షోరూంను బుధవారం ప్రారంభించారు. అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి గ్రామ పంచాయతీ సర్పంచు బోనగిరి శోభవరప్రసాద్‌రెడ్డి దంపతులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం మండలంలోని ప్రజలకు సరసరమైన ధరలకు హోండా కంపెనీ ద్విచక్రవాహనాలు అందించాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో హోండా షోరూంను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, బోనగిరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.









9-2Pg10:Layout 1 09/02/23 10:29 PM Page 1





## నాగ్‌పూర్‌పిచ్‌ను పరిశీలించిన ఆసీస్ హెడ్‌కోచ్

**నాగ్‌పూర్:** భారత్‌ఆస్ట్రేలియాలమధ్య జరిగే తొలి టెస్టుమ్యాచ్‌కి నాగ్‌పూర్ ఆతిథ్యం ఇస్తోంది. గురువారం ఉదయం 9.30 గంటలకు మ్యాచ్‌ప్రారంభం అవుతుండగా ఇప్పటికే రెండుజట్ల ఆటగాళ్లు అక్కడికి చేరుకుని నెట్‌లోప్రాక్టీస్‌చేస్తున్నారు. మ్యాచ్‌కి ముందు నాగ్‌పూర్‌పిచ్ ఆస్ట్రేలియా హెడ్‌కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్‌తోకలిసి వైస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ పరిశీలిస్తూ కనిపించాడు. నాగ్‌పూర్ పిచ్ స్పిన్‌కి అనుకూలం అయితే క్యూరేటర్ మాటల్ని బట్టిచూస్తుంటే పిచ్‌డ్రైగా ఉండి తొలిరోజునుంచే బంతి తిరిగే సూచనలున్నాయి. అలాఅయితే భారత స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లను ఎదుర్కోనడం ఆసీస్ బ్యాటర్లకు సవాలే. ముఖ్యంగా ఆసీస్‌పై మెరుగైన రికార్డు ఉన్న అశ్విన్‌కు వికెట్లు పండగేనని చెప్పాలి. అశ్విన్‌ను ఎదుర్కొనేందుకు నెట్స్‌లో ప్రత్యేకించి ఆసీస్ టాప్ ఆర్డర్ బ్యాటర్లుప్రాక్టీస్‌చేస్తున్నారు. అశ్విన్‌బౌలింగ్ తరహాలోనే ఉన్న బరోడా బాబు మహేష్ పితియాని నెట్స్‌కు పిలిపించుకుని మరీ ఆతని బౌలింగ్‌లో ఆసీస్‌బ్యాటర్లు ప్రాక్టీస్‌చేసారు. మహేష్ ప్రాక్టీస్ సెషన్‌లో ఆరుసార్లు స్టీవ్‌స్మిత్‌ని ఔట్‌చేసాడట. అశ్విన్ బౌలింగ్ ఎదుర్కొనేందుకు మేం సిద్దమేనంటున్న బ్యాటర్లు లోలోపల కంగారుగానే ఉంది. ఆసీస్‌పై టెస్టుల్లో అశ్విన్ ఇప్పటికే 89 వికెట్లు తీసాడు. కేవలం 18 టెస్టుల్లోనే ఈ రికార్డుసాధించాడు. దీనితో అశ్విన్‌తోనే ఆసీస్‌కు ఎక్కువప్రమాదం ఉందని ఆ దేశ మాజీక్రికెటర్లు చెపుతున్నారు.

## పిచ్‌పైకాదు ఆటపై దృష్టిపెట్టాలి

### ఆసీస్ ఆరోపణలకు కెప్టెన్ కౌంటర్ అటాక్



**నాగ్‌పూర్:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ప్రారంభానికి ఒక్కరోజుముందు తొలతిటెస్టు జరిగే నాగ్‌పూర్‌పిచ్‌పై ఆస్ట్రేలియా మాజీలు అక్కడి మీడియాలుచేస్తున్న ఆరోపణలను భారత్‌కెప్టెన్ తీవ్రంగాఖండించారు. పిచ్‌ను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన ఆరోపణలపై రోహిత్ స్పందిస్తూ ఆటపై దృష్టిపెట్టాలని, పిచ్‌పై కాదని కౌంటర్ అటాక్ చేసాడు. మీడియాతో రోహిత్‌మాట్లాడుతూ ఆటపై దృష్టిపెట్టండి పిచ్‌పై కాదు. ఇక్కడ ఆడే 22 మంది ఆటగాళ్లు నాణ్యమైన ఆటగాళ్లే అంటూ జవాబిచ్చాడు. ఇక పిచ్‌గురించి మాట్లాడు తూ ఇది స్పిన్నర్లకు సహకరిస్తుందని ఈపరిస్థితుల్లోస్ట్రైక్ రొటేట్‌చేయడం ఎంతోముఖ్యమన్నాడు. ప్రణాళికతో ఆడాల్సి ఉంటుందని, ఒక్కొక్కరికి ఒక్కో పద్దతి ఉంటుందని, కొందరు స్వీప్‌షాట్లు ఆడటానికి ఇష్టపడతారని, కొందరు బౌలర్‌పైనుంచి కొట్టేప్రయత్నంచేస్తారని స్ట్రైక్‌రొటేట్‌చేయడం అవసరమని కొన్నిసార్లు ఎదురుదాడి చేయాలని రోహిత్ వెల్లడించాడు. సిరీస్‌పై మాట్లాడుతూ ఇదొక ఛాలెంజింగ్ సిరీస్ అని ఈసిరీస్ గెలవాలనుకుంటున్నామని సన్నద్ధతే కీలకమని మనం బాగా సిద్దమైతే అందుకు తగిన ఫలితాలు రాబట్టుకోగలమని హిట్‌మాన్ కెప్టెన్ అన్నాడు.

### టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు

# టీమిండియా రిహార్సల్స్



## నేడు నాగ్‌పూర్‌లో ఆసీస్ వర్సెస్ భారత్ తొలి టి20

**నాగ్‌పూర్:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ వేటలో ఉన్న టీమిండియాకు అసలుసిసలు పరీక్ష ప్రారంభం అవుతోంది. ఫైనల్ చేరాలంటే తప్పకుండా నెగ్గాల్సిన సిరీస్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాతో తలపడుతోంది. గురువారంనుంచి నాగ్‌పూర్‌వేదికగా జరిగే తొలి టెస్టులో జట్టు పేయర్లు నాగ్‌పూర్‌లోనే ప్రాక్టీస్‌ను ఇరుజట్లు ముమ్మరంచేసాయి. సొంత అభిమానులమధ్య మరోసారి ఆధిపత్యం చాటిచెప్పాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఇదే సమయంలో ఈసారి టీమిండియాకు గట్టిపోటీ ఇచ్చే లక్ష్యంతో ఆసీస్ ఉంది. మన పిచ్‌లలో ఉండే సహజసిద్దమైన స్పిన్‌కు రెడీ అయినట్లు టీం వెల్లడించింది. ఇక ఆస్ట్రేలియాతో జరిగే తొలిటెస్టు తుదిజట్టు ఎంపికపై టీమిండియా ఎటూ తేల్చుకోలేకుండా ఉంది. ఎవరిని ఆడించాలి ఎవరిని బెంచ్‌కి పరిమితంచేయాలో పాలుపోవడంలేదు. కోచ్‌ద్రావిడ్, కెప్టెన్ రోహిత్‌లు తికమక పడుతున్నట్లు అంచనా. ఇక ముగ్గురు స్పిన్నర్లు ఇద్ద పేసర్ల ఫార్ములాతో బరిలోకి రావాలా లేక ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురుపేసర్లతో బరిలోకి దిగాలా అన్నది సందిగ్ధంగా ఉంది. మొదటి దానికే టీమ్‌మేనేజ్‌మెంట్ ఓటువేస్తున్నట్లు కనిపిస్తోంది.

పిచ్‌స్పిన్‌కావడంతో ఇద్దరుపేసర్లతో బరిలోకి దిగే అవకాశంలేకపోలేదు. దాంతో తొలిటెస్టులో సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, అక్షర్‌పటేల్‌లు బెంచ్‌కేపరిమితం కావాల్సి ఉంటుంది. రిషబ్‌పంత్ లేనందున వికెట్‌కీపర్ శ్రీకర్‌భరత్ అరంగేట్రంచేయవచ్చని అంచనా. టి20 ఫార్మాట్‌లో దంచి కొట్టి ఆల్‌ఫార్మాట్‌ప్లేయర్‌గామారిన సూర్యకుమార్ యాదవ్ టెస్టుల్లో అరంగేట్రంచేసేందుకు మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఓపెనర్లుగా గిల్ రోహిత్‌లు బరిలోకి వస్తారని, రాహుల్ ఐదోస్థానంలో బ్యాటింగ్‌కు రావచ్చని అంచనాలున్నాయి. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతుంది. భారత్ స్వదేశంలో 2017 బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని గెలిచింది. తుదిజట్టు అంచనాగా రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్; రవీంద్రజడేజా, కెఎస్‌భరత్, ఆర్ అశ్విన్; కుల్దీప్‌యాదవ్, మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారు.

### లండన్ ఓవల్ గ్రౌండ్‌లో ప్రపంచ

# టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్స్

### జూన్ ఏడునుంచి 11వరకూ టైటిల్‌ఫైట్

**దుబాయ్:** ఐసిసి ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021:23 ఎడిషన్‌కు సంబంధించి తుది ముహూర్తం ఖరారయింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానం వేదికగా వచ్చే జూన్ ఏడునుంచి 11వరకూ ఈ టైటిల్‌ఫైట్ నిర్వహిస్తామని ఐసిసి బుధవారం ప్రకటించింది. జూన్ 12ను రిజర్వుడేగా కేటాయించింది. ఆస్ట్రేలియా ఈ పోటీల్లో ఇప్పటికే ఫైనల్‌చేరగా మరో బెర్త్‌కోసం టీమిండియా, శ్రీలంక దక్షిణాఫ్రికాలు పోటీపడుతున్నాయి. రెండేళ్లపాటు తొమ్మిదిజట్లమధ్య జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో మొత్తం 24 టెస్టుల్లో 61 మ్యాచ్‌లు జరగనున్నాయి. భారత్ ఆస్ట్రేలియా మధ్య గురువారంనుంచి ప్రారంభం కాబోతున్న నాలుగు టెస్టుల సిరీస్ ఇరుజట్లకు ఈ ఛాంపియన్‌షిప్‌లో చివరిది. న్యూజిలాండ్‌తో శ్రీలంక, వెస్టిండీస్‌తో దక్షిణాఫ్రికా రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో ఆస్ట్రేలియా జట్టు 136 పాయింట్లతో టాప్‌లో ఉంది. 14 మ్యాచ్‌లు ఆడిన భారత్ 8మ్యాచ్‌ల్లో గెలిచి 99 పాయింట్లతో రెండోస్థానంలో ఉంది. పది మ్యాచ్‌లు ఆడి ఐదు విజయాలతో 64 పాయింట్లతో శ్రీలంక మూడోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా కూడా 13 మ్యాచ్‌లు ఆడి ఆరువిజయాలతో 74 పాయింట్లతో నాలుగోస్థానంలో ఉంది. కానీ ఆసీస్‌మాత్రం 15 మ్యాచ్‌లు ఆడి పది విజయాలుసాధించింది. కరోనా టైమ్‌నుంచి జట్ల ర్యాంకింగ్‌లను పాయింట్ల ఆధారంగా కాకుండా మ్యాచ్‌ల గెలుపుశాతం ఆధారంగా నిర్ణయించారు. ఆసీస్‌కు 75.56శాతం, భారత్ 58.93శాతం, శ్రీలంక 53.33శాతం, దక్షిణాఫ్రికా 48.72శాతం చొప్పున టాప్ నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ఆస్ట్రేలియాతోప్రారంభం అవుతున్న నాలుగు టెస్టుల సిరీస్‌ను గెలిస్తేనే భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కుతుంది. కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా ఫైనల్ బెర్త్ ఆశలుంటాయి. ఓడితే మాత్రం బెర్త్‌చేజారిపోతుంది. ఈ సిరీస్‌కి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. డబ్ల్యుటిసి తొలి ఎడిషన్‌లో అసాధారణప్రదర్శనతో ఫైనల్స్‌కుచేరిన టీమిండియా కీలక ఫైనల్‌లోమాత్రం న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది. వర్షం అంతరాయంతో ఆరురోజులుపాటుజరిగిన ఈమ్యాచ్‌లో టీమిండియా అవకాశాలు దెబ్బతిననఅనయి. ఇక ఐపిఎల్ 2023 సీజన్‌తర్వాత తాజా ఎడిషన్ ఫైనల్‌జరగనుండటం టీమిండియాకకు ప్రతికూలం కావచ్చని నిపుణుల అంచనా.




## రాహుల్‌కంటే గిల్ బెటర్!

### ఓపెనర్లపై నెటిజన్లలోపోటీ

**న్యూఢిల్లీ:** భారత టెస్టుజట్టులో ఓపెనింగ్ స్థానం కోసం పోటీ పెరిగింది. కెప్టెన్ రోహిత్‌వర్మ ఓపెనర్‌గా రావడం లాంఛనమే అయితే ఆతనికి జోడీ ఎవరు అనేది ఇపుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. ఆసీస్‌తో నాగ్‌పూర్ వేదికగా గురువారంనుంచి తొలిటెస్టుమ్యాచ్‌ప్రారంభం అవుతోంది. ఇప్పటివరకూ కెఎల్‌రాహుల్, శుభమన్‌గిల్‌లలో ఎవరు ఓపెనర్ అన్నది నిర్ధారణ కాలేదు. కెప్టెన్‌కూడా స్పష్టత ఇవ్వడంలేదు. గిల్‌పరంగాచూస్తే కొన్నిరోజులుగా సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. సెంచరీ, డబుల్‌సెంచరీతో ఓపెనింగ్‌స్థానంకోసం మూడు ఫార్మాట్లలోను గట్టిపోటీనిస్తున్నాడు. కెఎల్ రాహుల్ మాత్రం అంత టచ్‌లో లేనట్లు కనిపిస్తోంది. గ తేడాది గాయం నుంచి కోలుకుని జట్టులోకి రీ ఎంట్రీ ఇచ్చిన తర్వాత కనీసం ఒక్కసిరీస్‌లోకూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. దాంతో కెఎల్‌రాహుల్‌తో పోలిస్తే శుభమన్‌గిల్‌కే నెటిజన్లనుంచి ఎక్కువమద్దతు లభించింది. మాజీ హెడ్‌కోచ్‌రవిశాస్త్రికూడా నెటిజన్లకే మద్దతిచ్చాడు. రాహుల్ ప్రస్తుతం భారత టెస్టుజట్టుకు వైస్‌కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే వైస్ అయినంతమాత్రాను తుదిజట్టులో ఆటోమేటిక్‌ఛాయిస్‌గా ఎంపికచేయాల్సిన అవసరం లేదని రవిశాస్త్రి అన్నాడు. ఫుట్‌వర్క్, షాట్ సెలక్షన్ పరంగా ప్రస్తుతం రాహుల్‌కంటే గిల్‌మెరుగ్గా ఉన్నాడని కితాబిచ్చిన రవిశాస్త్రి తుదిజట్టు ఎంపికనిర్ణయం మాత్రంపూర్తిగా జట్టు మేనేజ్‌మెంట్‌దేనని తేల్చేసాడు.

## నాగ్‌పూర్ పిచ్‌పై కోచ్‌ద్రావిడ్ అసంతృప్తి



**నాగ్‌పూర్:** భారత్ ఆసీస్‌జట్లమధ్యజరిగే బోర్డర్ గావస్కర్‌ట్రోఫీలో చర్చలన్నీ పిచ్‌పైనే జరుగుతున్నాయి. భారత్ తమకు అనుకూలంగా ఉండే స్పిన్ వికెట్లను తయారుచేసిందని ఆసీస్‌మీడియాతోపాటు ఆజట్టు ఆటగాళ్ల చేసిన ఆరోపణలతో టీమిండియా హెడ్‌కోచ్ నాగ్‌పూర్‌పిచ్‌పై అసంతృప్తి వ్యక్తంచేసాడు. పిచ్‌లు తమకు అననుకూలంగా ఉండేవిధంగా సిద్ధంచేసుకుంటున్నదన్న ఆసీస్ ఆరోపణలను పట్టించుకోని భారత్ టర్నర్ వికెట్‌ను సిద్ధంచేయాలని క్యూరేటర్‌ను కోరింది. నాగ్‌పూర్ టెస్ట్‌కోసం సిద్ధంచేసిన పిచ్‌పై ద్రవిడ్ అసంతృప్తి వ్యక్తంచేసాడు. మ్యాచ్‌ప్రారంభానికి 72 గంటలముందు పిచ్‌ను మార్చాలని క్యూరేటర్‌ను ద్రవిడ్‌కోరినట్లు తేలింది. రెండుమూడురోజులుగా భారత్‌జట్టు తొలిటెస్టుజరగనున్న విసిఎ స్టేడియం సెంటర్ వికెట్‌పై ప్రాక్టీస్‌చేసింది. హటాత్తుగా ద్రవిడ్‌మ్యాచ్ ప్రారంభానికిమూడురోజులముందు పిచ్‌మార్చాలని కోరడంతో అధికారులు, క్యూరేటర్లు రాత్రిపగలు కొత్తపిచ్‌ను సిద్ధంచేసేందుకు ప్రయత్నించారు. పిచ్‌ను మార్చితే సైట్‌స్క్రీన్స్‌ను కూడా అందుకు తగ్గట్లు సర్దుబాటుచేయాలి. స్పిన్‌ఫ్రెండ్లీ పిచ్‌లపై ఆడేందుకు టీమిండియాను హెడ్‌కోచ్ సిద్ధంచేయడమే ఈమార్పుకు కారణం.

# ఆర్‌బిఐ మరోసారి రెపో రేట్ల పెంపు

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** యూనియన్ బడ్జెట్ తర్వాత రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త యేడాది తన తొలి మానిటరీ పాలసీ సమావేశాన్ని నిర్వహిస్తోంది. బుధవారం నిర్వహిస్తున్న సమీక్షా సమావేశంలో కీలక వడ్డీరేటు అయిన రెపోరేటును 25 పాయింట్ల మేర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మూడు రోజుల పాటు జరిగిన ఎంసిసి సమావేశాల్లో చివరి రోజున గవర్నర్ శక్తికాంత దాస్ రేట్ల ప్రకటన చేశారు. రిటైల్ ద్రవ్యోల్బణం మోడరేషన్ సంకేతాలను చూపడం, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 6శాతం ఎగువ టాలరెన్స్ స్థాయి కంటే తక్కువగా ఉండడం, ఏప్రిల్ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం కావడం లాంటి కారణాల వల్ల సెంట్రల్ బ్యాంకు ఈ సారి రేట్ల పెంపులో దూకుడు తగ్గించింది. గతంలో మాదిరిగా కొనసాగితే జిడిపి వృద్ధి మందగిస్తుందని నిపుణులు అంచనా వేసిన తరుణంలో కీలక వడ్డీరేట్ల పెంపులో ఆర్‌బిఐ జాగ్రత్తగా ముందుకు సాగుతున్నట్లు చెప్పుకోవచ్చు. ద్రవ్యోల్బణం



కారణంగా రిజర్వ్‌బ్యాంకు 2022 మే నుంచి రెపోరేటు పెంపును కొనసాగిస్తోంది. అప్పట్లో మొదటిసారి 40బేసిస్‌పాయింట్లను పెంచింది. ఆ తర్వాత మూడు సార్లు జూన్ నుంచి అక్టోబర్ మధ్య నిర్వహించిన ఎంపిసి సమావేశాల్లో 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటును ఆర్‌బిఐ పెంచింది. చివరిగా డిసెంబర్‌లో నిర్వహించిన ద్రవ్యపరపతి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపులో దూకుడును కొంత తగ్గించి 35 బేసిస్ పాయింట్లకు పరిమితంచేసింది. దీంతో ప్రస్తుతం రెపో రేటు 6.25 శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంకు తన వడ్డీరేట్లను పెంచడం వల్ల గృహ రుణాలు, కారు లోన్స్, పర్సనల్ లోన్స్ వంటివి కొంతమేర ఖరీదు కానున్నాయి. ఇది రుణగ్రహీతలకు కొంత భారాన్ని కలిగిస్తున్నప్పటికీ పొదుపరులకు మాత్రం మంచి వడ్డీ ఆదాయం లభిస్తోంది. వడ్డీరేట్ల పెరుగుదల కారణంగా బ్యాంకు డిపాజిట్లపై రేట్లు మరింత ఆకర్షణీయంగా మారాయి.

## అదానీకి మహారాష్ట్ర ప్రాజెక్టు అప్పగింత

**ముంబై, ఫిబ్రవరి 8:** హిండెన్‌బెర్గ్ ఆరోపణలతో ఒక్కసారిగా అందరూ ఉన్న ఏకాకిగా మారారు దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగా అనేక సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. కానీ ఇది జరిగి దాదాపు రెండు వారాలు గడుస్తున్న తర్వాత పరిస్థితులు పూర్తిగా మారినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర ప్రభుత్వం తన తాజా నిర్ణయంతో అదానీకి అండగా నిలుస్తోంది. అతిపెద్ద మురికివాడగా ఉన్న ధారావీని రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టను అధికారికంగా అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి సన్నాహాలు చేస్తోంది ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం. ప్రాజెక్టును అదానీ గ్రూప్‌కు అప్పగించడానికి



ప్రభుత్వ తీర్మానాన్ని జారీచేయనున్నట్లు డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టును దక్కించుకునేందుకు గతంలో అదానీ గ్రూప్ బిడ్ దాఖలు చేసిన విషయం విదితమే. అంచనా వేసిన రూ.23 వేల కోట్ల ప్రాజెక్టు కోసం రూ.5,069 కోట్లకు వేలం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలోని మురికివాడల ప్రజలు లబ్ధి పొందనున్నారు. ఈ ప్రాజెక్టు కింద ధారవిలోని మురికివాడల్లో నివసిస్తున్న అర్హులైన ప్రజలు ఉచితంగా ఇళ్లను పొందనున్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న విషయం విదితమే. ప్రాజెక్టు రద్దును సవాలుచేస్తే దుబాయ్‌కి చెందిన సెక్లింక్ గ్రూప్ దాఖలు చేసిన కేసు బాంబే హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, గత డిసెంబరులో అదానీ గ్రూప్‌కు ఈ ప్రాజెక్టును అప్పగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి అవసరమైన 47 ఎకరాల రైల్వే భూమిని జాయింట్ మేనేజ్‌మెంట్ చివరి దశలో ఉంది.

## బ్యాంకు రుణాలపై అదానీ ఎఫెక్ట్ ఉండదు: ఫిచ్, మూడీస్

**ముంబై, ఫిబ్రవరి 8:** అదానీ గ్రూప్, హిండెన్‌బెర్గ్ వివాదం నేపథ్యంలో రేటింగ్ దిగ్గజాలు కీలక వ్యాఖ్యలు చేశాయి. అదానీ గ్రూపునకు బ్యాంకుల రుణాలు వాటి 'రుణ నాణ్యతపై' ప్రభావితం చూపే భారీ స్థాయిలో లేవని గ్లోబల్ రేటింగ్ దిగ్గజాలు ఫిచ్, మూడీస్ పేర్కొన్నాయి. అవసరమైతే వాటికి ఆ స్థాయిలో ప్రభుత్వం నుంచి మూలధన మద్దతు అందే అవకాశం ఉందని కూడా విశ్లేషించాయి. ప్రైవేట్ రంగ బ్యాంకుల కంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు ఎక్కువ రుణాలు ఇచ్చినప్పటికీ, అవి ఆయా బ్యాంకుల మొత్తం రుణాలలో ఒక శాతం కంటే తక్కువగా ఉన్నాయని మూడీస్ పేర్కొంది. 'భారతీయ బ్యాంకుల కార్పొరేట్ రుణాల మొత్తం నాణ్యత స్థిరంగా ఉంది. అయితే గత కొన్ని సంవత్సరాలలో చిన్న స్థాయి కార్పొరేట్‌లు నష్టపోయాయి. ఇది కొన్ని బ్యాంకుల కార్పొరేట్ రుణ పుస్తకాలలో భారీ వృద్ధిని నిలువరించింది అని మూడీస్ విశ్లేషించింది. ఏదైనా అవసరమైతే అసాధారణ రీతిలో బ్యాంకింగ్‌కు ప్రభుత్వ మూలధన మద్దతు ఉంటుంద



నడంలో సందేహం లేదని ఫిచ్ తన నివేదికలో పేర్కొంది. అదానీ గ్రూప్‌కు దేశ దిగ్గజ బ్యాంకు రుణాలు రూ.27వేల కోట్లు. పంజాబ్ నేషనల్ బ్యాంకు వాటా రూ.7 వేల కోట్లు. ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు మొత్తం రుణాల్లో అదానీ గ్రూప్ రుణ వాటా 0.94 శాతం. దేశ మౌలిక రంగం పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్న అదానీ గ్రూప్‌కు కష్టాలు కొనసాగితే, మధ్యకాలికంగా అది దేశ ఆర్థిక వృద్ధిపై నామమాత్రపు ప్రభావమే చూపుతుందని ఫిచ్ అంచనా వేస్తోంది.

## 'జూమ్'లో 1300 మంది ఔట్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 8:** ఇప్పుడు అమెరికన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ కంపెనీ జూమ్ వంతు వచ్చింది. తమ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 15శాతం అంటే దాదాపు 1,300 మంది ఉద్యోగులను ఇంటికి పంపేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు తమ బ్లాగ్ ద్వారా ఉద్యోగులకు తెలియచేసింది. సంస్థలోని ప్రతి విభాగంలోనూ ఉద్యోగుల కోత ఉంటుందని జూమ్ సిఇఒ ఎరిక్ యాన్ తెలిపారు. నిర్ణయం కఠినమైనదే అయినా తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకోవాల్సి వచ్చిందని, కష్టపడి పనిచేసే, నైపుణ్యం ఉన్న తమ సహచరులను తొలగించక తప్పడం లేదని చెప్పారు. తన వేతనంతో పాటు, ఇతర ఎగ్జిక్యూటివ్‌ల వేతనంలోనూ కోత ఉంటుందని ఈ సందర్భంగా ఎరిక్ పేర్కొన్నారు. కంపెనీ వ్యవస్థాపకుడిగా, సిఇఒగా ఉద్యోగుల తొలగింపునకు పూర్తి బాధ్యత తనదేనని అన్నారు. మాటల్లోనే కాకుండా తనపై సొంతంగా చర్యలు తీసుకోవడం ద్వారా దానికి బాధ్యత వహిస్తానని పేర్కొన్నారు. అందులో భాగంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో తన వేతనాన్ని 98 శాతం తగ్గించుకుంటున్నట్లు చెప్పారు. అలాగే ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ బృందం సభ్యులు కూడా తమ మూల వేతనాలను 20శాతం తగ్గించుకుంటారని వివరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ బోనస్‌ను కూడా వారు కోల్పోతారని తెలిపారు.

## ఫైనాన్స్, ఐటి రంగాల మద్దతు

**ముంబై, ఫిబ్రవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. దీంతో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. ఊహించినట్లుగానే ఆర్‌బిఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచడం సూచీలపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో సెన్సెక్స్ 377 పాయింట్లు పుంజుకొని 60,663.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 150 పాయింట్ల లాభంతో 17,871.70 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, రిలయన్స్, విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.50గా ఉంది. అదానీ విల్మర్ మూడవ త్రైమాసిక ఫలితాల్లో 15శాతం లాభాన్ని నమోదు చేసింది. దీంతో అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో ఏకీకృత నికర లాభం రూ.246.11 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.211.41 కోట్లుగా నమోదైంది. మొత్తం ఆదాయం కూడా 14,398.08 కోట్ల రూపాయల నుంచి 15,515.55 కోట్ల రూపాయలకు పెరిగింది.



## క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే నాణేలు!

**ముంబై, ఫిబ్రవరి 8:** చిల్లర సమస్యకు చెక్‌పెడుతూ ముఖ్యంగా నాణేల చలామణిని ప్రోత్సహిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంకు సరికొత్త పరిష్కారాన్ని తీసుకొస్తోంది. కొన్ని ముఖ్యమైన బ్యాంకులతో కలిసి క్యూఆర్ కోడ్ బేస్డ్ కాయిన్ వెండింగ్ మిషన్లను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ద్రవ్య విధాన ప్రకటన సందర్భంగా తెలియచేశారు. ఎంపిక చేసిన 12 నగరాల్లోని 19 ప్రాంతాల్లో ఈ మిషన్లను పైలట్ ప్రాజెక్ట్ కింద ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సాధారణంగా కాయిన్ వెండింగ్‌మిషన్లలో మనం నోట్లు పెడితే అందుకు తగినంత నగదు నాణేల రూపంలో వస్తుంది. కానీ నోట్లు



లేకుండా నగదు నాణేల రూపంలో కావాల్సిన వారు ఈ మిషన్ల ద్వారా పొందవచ్చు. ఇతర కాయిన్ వెండింగ్ మిషన్‌ల మాదిరిగా కాకుండా ఇది యుపిఐ వ్యవస్థ అనుసంధానంతో పనిచేస్తుంది. కాయిన్స్ కోసం నోట్లు ఇవ్వాల్సిన పనిలేదు. వినియోగదారులు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమకు కావాల్సిన నాణేలు, అవసరమైన డినామినేషన్‌లో పొందవచ్చు. పైలట్ ప్రాజెక్ట్ కింద మొదట ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ మిషన్ల పనితీరు, ఉపయోగాన్ని పరిశీలించిన తర్వాత ఇతర ప్రాంతాలకు విస్తరించి నాణేల విస్తృత చలామణికి సంబంధించి బ్యాంకులకు గైడ్‌లైన్స్ ఇవ్వనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ పేర్కొన్నారు.

## మైక్రోసాఫ్ట్ 'బింగ్' సెర్చ్ ఇంజిన్ లాంచ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:** సెర్చ్ ఇంజిన్ మార్కెట్‌లో గూగుల్ ఆధిపత్యానికి చెక్‌పెట్టేలా మైక్రోసాఫ్ట్ సంస్థ తాజాగా కొత్త బింగ్ సెర్చ్ ఇంజిన్‌ను ప్రారంభించింది. మైక్రోసాఫ్ట్ సారథ్యంలోని చాట్‌బాట్ 'చాట్‌జిపిటి'కి పోటీగా గూగుల్ బార్డ్ పేరిట తన చాట్‌బాట్‌ను పరిచయం చేసిన మరుసటి రోజు మైక్రోసాఫ్ట్ కొత్త 'బింగ్'ను వినియోగదారుల ముందుంచింది. చాట్‌జిపిటి కంటే అధిక సామర్థ్యం కలిగిన లాంగ్వేజ్ మోడల్‌తో ఈ సెర్చ్ ఇంజిన్‌ను తీర్చిదిద్దింది. కొత్త బింగ్‌తో పాటూ ఎడ్జ్ బ్రౌసర్ కూడా మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. కృత్రిమ మేథ (ఏఐ) ఆధారిత లార్జ్ లాంగ్వేజ్ మోడల్‌తో సిద్ధం చేసిన బింగ్ కొత్త వర్షన్, ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషణకు మరింత అనుకూలమని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదేళ్ల తెలిపారు. సమాచార సేకరణ కోసమే దీన్ని ప్రత్యేకంగా రూపొందించామని చెప్పారు. చాట్‌జిపిటి కంటే ఇది శక్తిమంతమైనదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం బింగ్ సెర్చ్ ఇంజిన్, బ్రౌజర్ సేవలు కొద్ది మంది వినియోగదారులకు మాత్రమే పరిమితమయ్యాయి. భవిష్యత్తులో దీన్ని అందరికీ అందుబాటులోకి తెస్తామని మైక్రోసాఫ్ట్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, కన్స్యూమర్ మార్కెటింగ్ ఆఫీసర్ యూసుఫ్ మెహదీ పేర్కొన్నారు. బింగ్‌డాట్‌కామ్‌లో కొత్త సెర్చ్ ఇంజిన్ సేవలను ట్రై చేయవచ్చు. పూర్తిస్థాయి సేవల కోసం వినియోగదార్లు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఏఐ ఆధారిత బింగ్ సెర్చ్ ఇంజిన్, ఎడ్జ్ బ్రౌజర్లు వినియోగదారులకు సాయంగా ఉండే కో-పైలట్‌లు అని మైక్రోసాఫ్ట్ సంస్థ అభివర్ణించింది. అవి యూజర్లు కోరిన సమాచారాన్ని మరింత కచ్చితంగా, పూర్తి వివరాలతో అందిస్తాయని పేర్కొంది. 'సాఫ్ట్‌వేర్ రంగంలోని అన్ని విభాగాల ముఖచిత్రాల్నీ ఏఐ మార్చివేస్తుంది. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో సమాచార అన్వేషన తీరుతెన్నులు సమూలంగా మారిపోతాయి' అని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల తెలిపారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.